Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

కేసరి, కే. యస్, 1875-1953

తులసి

మద్రాసు, 1927

Record no. 435

Kēsari, Kē. Yan, 1875-1953

Tulasi

Madrāsu, 1927

Record no. 435

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

కేసరి, కే. యన్, 1875-1953.

తులసి : సవిమర్శమగు జాతీయ మూలికను గుఱించిన వ్యాసము / గ్రంథకర్త కే. ఎన్. కేసరిగారు.- మద్రాసు : మెస్సర్సు కేసరి కుటీరము, 1927.

10, 70, (2) p. ;18 cm.

Record no. 435

Kēsari, Kē. Yan, 1875-1953.

Tulasi : savimarśamagu jātīya mūlikanu gur̲iñcina vyāsamu / granthakarta Kē. En. Kēsarigāru.- Madrāsu : Messarsu Kēsari Kuṭīramu, 1927.

10, 70, (2) p. ;18 cm.

Record no. 435

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB **Date filming began:**

సారస్వత నికేతనం, వేటపాలెం.

పుస్తకము పేరు : తులసి

గ్రంథకర్త పేరు : కె. యస్. కేసరి

అనువాదకుడు :

గ్రంథ సంఖ్య : ౩౩౮౦ వర్గ సంఖ్య : [illegible]

651
7

3651
7

సారస్వత నికేతనము, వేటపాలెం

గ్రంథసంఖ్య. 3320

615.8651
M7

యీ గ్రంథమును యిందు క్రింద కడపటిదిగా యుండు తేదీలోపల వాపసు యివ్వవలెను.

JUL 15 1940	1-11-88
MAR. 7 1941	3912
11.2.43	14.7.99
6.4.43	
22.6.43	
17.11.43	
[illegible]	
28.5.44	
24.7.44	
5.12.44	
10.1.45	
4.4.48	
27.5.57	
30.9.84	

3320

No. 1.

తులసి

సారస్వతనికేతనము, వేటపాలెము.
పుస్తకము నంబరు 3320
తరగతి నంబరు
ఇంటికి ఇయ్యబడును.
ఇంటికి ఇయ్యబడదు.

కే॥ అ
615.8651
M7

డాక్టర్. కే. ఎస్. కేసరి.

శ్రీః.

తులసి.

సవిమర్శమగు జాతీయ మూలికను గుఱించిన వ్యాసము.

గ్రంథకర్త:

డాక్టర్. కే. ఎన్. కేసరిగారు,

ఆయుర్వేద వైద్యులు; కేసరీ కుటీరాధిపతులు.

ప్రకాశకులు:—

మెస్సర్సు కేసరి కుటీరమువారు, ఎగ్మూరు, మద్రాసు

1927.

All Rights Reserved.] [Price 8 As.

PRINTED AT:
"Lodhra Press," Egmore, Madras.

615.8651
M7

పీఠిక.

శ్రీయుతులును, నాకు ఆప్తవర్గములోని వారునగు మదరాసు కేసరికుటీరము వైద్యశాలా సంస్థాపకు లగు డాక్టరు కే. ఎస్. ేసరిగారు ప్రస్తావవశమున ఆంధ్రదేశమునందలి జనసామాన్య ునకు సులభముగా నందుబాటులోనుండు మూలికలను ుజేంచి యొకమాఱు ముచ్చటించుచు, నిత్యకృత్యవ్యవహార ులలో నాచారమునకేమి మతవిషయమునకేమి ఆరోగ్య ాస్త్ర విధులకేమి అన్ని విధముల సమన్వయము చేయుచు ెనవా రేర్పఱచిన కట్టుబాటులు రానురాను శిథిలము లగు చున్నవనియును, అందులకు గాను దేశమునందు తక్కిన విషయములలో శ్రద్ధాళువులై పనిచేయుచున్న దేశభక్తుల ానే, ఇట్టి విషయములలో గూడపనిచేసి పామరజనమును ంబోధించుట అత్యంతావశ్యక మనియును, అందులకు పని ేయువారున్ను చాల తక్కువగా నున్నా రనియును, సెల చ్చిరి. నేను వారి మాట కంగీకరించి 'నిజమే మీబోంటు ్లై యుద్యమములను సాగింపఁ బూనుకొనవలయు'—నంటిని. ామాట నాలోన నుండగనే వా రదివఱకే ఈయుద్యమము కు యత్నము చేయుచు సామగ్రిని సేకరించికొని వ్రాసి యున్న వ్రాఁతకాపీలను నాకు చూపిరి. నిరాడంబరముగా నిట్లు సోదర దేశీయుల విజ్ఞానాభివృద్ధికై కృషిచేయుచున్నవా రీకాలమున నత్యల్పముగా గానవచ్చుచుందురు గదా!

డాక్టరు కేసరిగారు చిన్నచిన్న పొత్తములుగా పంచి పెట్టందలంచి సేకరించి కొనియున్న విజ్ఞాన కుసుమ గుచ్ఛములలో ప్రస్తుతము ముద్రితమై ప్రజల కర్పింపఁబడుచున్న ఈ తులసి వ్యాసము తొలు దొల్తటిది. ఇట్టి వానిని వీరింకను పది పదునైదు విషయములను గుఱించి వ్రాసి యున్నారు. కేసరిగారు సిద్ధము చేసి యుంచుకొనిన ఇట్టి చిన్ని సంపుటములలో మన సోదరాంధ్ర దేశీయులకు నిత్య కృత్యములలో నెక్కడ పట్టిన నక్కడ దొరకెడునవియై, గుణము నొసంగుటలో నద్భుత మహత్త్వము గల నేలవేము వేప మొదలగు సర్వసాధారణములగు నౌషధులను పెక్కింటిని గుఱించి వ్రాసిన అమూల్య విషయములు చాల గలవు.

ప్రకృతము ప్రకటిత మగుచున్న తులసిని గూర్చిన యీ చిన్న పుస్తక మొక్కటియే వారి పరిశ్రమమునందు గల అన్వేషణశక్తిని, మూలికాదులయందును తద్గుణమూలమును వివరించు నేర్పునందును గల విచక్షణతను వేయినోళ్లఁ జాటఁగల్గుచున్నయది. ఆంధ్రదేశమునందు గల పిన్నపెద్దలందఱిలోను, అనఁగా విద్య కలవారైనను కాకున్నను, విచక్షణత నుపయోగించు వారైనను కాకున్నను, అన్నిరకముల వారిలోను తులసిని యెఱుంగనివా రుండరన్న నతిశయోక్తి ఇసుమంతేనియు నుండదు.

ఏమందురా—తుడుము మొదలుకొని దేవతార్చనము వఱకును తులసి యుపయోగము అక్కఱలేని ఎట్టిపనియు మనకు లేదుగదా. పైని పిల్లలు మొదలుకొని పెద్దలవఱకును పండితులు మొదలు పామరులవఱకును నందఱును తులసి మొక్కను అనాయాసముగా గుర్తింపగల్గుదురు. నాగరకత పేరుతో కన్నులుగానని పట్టణముల ప్రాంతభూముల వారి విషయ మేమో చెప్పఁజాలము గాని, పల్లెలలో మాత్రము, అప్రయత్నముగానో సప్రయత్నముగానో తులసి మొక్కలు చొరకున్న జనుల నివాసస్థానము లరుదు. కాల దోషమువలన మనకు ఓషధీప్రస్థములను ప్రోదిచేయునట్టి యభ్యాసమును, వానిని సర్వేసర్వత్ర యుపయోగించి కృతార్థత నొందెడి యలవాటును, తప్పిపోయి యున్నను, ఇంకను ప్రాచీనుల వ్యవస్థాబలము మనల నోషధ్యాదులనామమాత్రమునైన నెఱుంగ జాలనంతటి దుస్థితికి రానీక అడ్డుకొనుచున్నది. కావుననే అనూచాన మగు సదాచారము ఇంకను మిగిలియున్నది. ఇట్టి సదాచారమునకును సత్సంప్రదాయమునకును మఱల దోహదమునిచ్చుటకే ఈచిన్నిపుస్తకమని చదువరులు జ్ఞప్తియం దుంచుకొనవలయును.

మనలో తులసియొక్క ప్రభావమును మఱచిపోకుండ కొంచెముగనో గొప్పగనో, ఇంతవరకును తద్గతమగు సంప్రదాయమును చెడకుండ, పట్టుకొని వచ్చుచున్నవారు మనస్త్రీలే.

పురుషులు ఏసంగదోషముచేతనో నిరంతరమగు నాస్తికతకు పాల్పడుచుండుటయును స్త్రీలు పూర్ణ ప్రతీకారమును చేయు శక్తి చాలినంతలేక ఏ యఱకొఱలుగానైన నేమి శక్తికొలది ఆస్తికతకు పూనుకొను చుండుటయుగూడ మనకింతవఱకు సంభవించినది. కాని ఇంతటనైనను మనవారీ విషయమును గుర్తించి చివికిపోవు సనాతనాచారముల పునరుద్ధరింప యత్నించుట అన్నిరీతుల మంచిపని యగు.

డాక్టరుగారు ఈతులసి వ్యాసమునందు తులసి యొక్క స్వరూపస్వభావములు చక్కగా మనసునకు వచ్చుటకై సంస్కృతవాఙ్మయమునందు గలపర్యాయ పదములను తత్సజాతీయములగు దేశభాషాపదములను ప్రస్తుతాంగ్లవ్యవహారనామములను వ్యుత్పత్తిసహితముగ నిర్వచించుచు, చికిత్సాకాలములో సుబోధముగా నుండురీతిని ద్రవ్యగుణ జాత్యాదులను చక్కగా నిర్వచించియున్నారు. దీనివలన జనసామాన్యమునకు ఆయావస్తువుల స్వయముగాఁ బరీక్షించి అందందు గలద్రవ్యగుణముల నిస్సందిగ్ధముగా నెఱుంగుటకు వీలు కల్గుచున్నది. ఇది ముఖ్యమగు సౌకర్యము.

పిమ్మట తులసి నెట్లెట్లు ఏయే వ్యాధులయందు ఉపయోగించినచో నేరీతిఫలితములు కలుగునో వివరించుచు, దుస్సహదారిద్ర్యముచే బాధితు లగు సామాన్య ప్రజలకు తులసికి మించిన దివ్యౌషధము వే ఱొండు లే దని సోదాహరణముగా

నిరూపించినారు. ఈసందర్భములో మనప్రాచీనులు ఆరోగ్యశాస్త్రవిధులకును మతవిధులకును ఎట్టి సంబంధమును జతచేసి శ్రేయఃప్రదు లైరో చక్కగా నాయాచోటుల నుల్లేఖించిరి.

'తులసి ఒకమూలిక. వీర్యవంతమగు నోషధి' అను వారి కిట్లు సమాధానము చేసి, తులసి దేవాంశమని భావించువారి భావనలను సమర్థించుచు మనహిందూ పురాణములలో తులసిని గుఱించి యేమి చెప్పడినదో,—అను విషయము నట్లే యాంధ్రీకరించి శ్రద్ధాళువులగు భక్తులకు ఆస్తికత్వము మున్నగు వానిని ప్రదర్శించినారు.

ఆ తరువాత మనవారి గృహస్థాశ్రమములకు లక్ష్మీసమానలగు పూర్వ సోదరీమణులు వారి వాఙ్మయమునందు (అనగా వారు ఆయాస్థితుల ననుసరించి పాటలుగాను పదములుగాను ఏర్పఱచుకొన్నట్టి వానియందు) ఏర్పఱచుకొని కేవలకంఠస్థములుగా తరతరముల వారిని చేర్చుచు వచ్చుచున్న తులసి పటలములు, తులసి గోవిందనామములు, మున్నగు వానిని ప్రత్యేకముగా కూర్చి సనాతనత్వమున కొకవింత చందమును చేకూర్చినారు. ఇది మఱియొక సౌకర్యము. దీనివలన మన జాతీయత స్వరూపము ఒక్కింత దిఙ్మాత్రముగా నిపుడు సంస్మరింప వీలు గలదు.

శ్రీ డాక్టరు కేసరిగారు ఏర్చికూర్చిన యీ తులసి వాఙ్మయమునందుగల తులసి పటలము లనునది భక్త్యుద్రేకములను

పొంపిరి గొల్పువానిలో ప్రధానముగా నున్నది. సాధారణముగా మనప్రాచీన విద్వాంసుల కిట్టివి నిస్సారము లనిపించుట సహజము. ఇక నవీను లగు నాంగ్ల పారంగతుల కిట్టివాని వాసన యేని గిట్టదు. అయినను స్త్రీజనములో వృద్ధురాండ్రిప్పటికిని తమ వాఙ్మయము చెడిపోకుండ నెట్లెట్లో కాపాడుకొనుచు వచ్చుచునే యున్నారు.

తులసి పటలములలో చక్కని కవిత్వమున్నది. అచ్చటచ్చట, అప్రయత్నముగా దుమికిన అనుప్రాసాదు లగు నన్నివిధములగు నందచందములు నున్నవి. పాడునప్పుడు శ్రోతలకు హాయి నీయగల చక్కని గేయఫణితి గలదు. ఇక నీతియును సారాంశములును లోకోత్తరములే కాని వేఱు కాదు. ఇట్టి వాఙ్మయశకలముల నుపేక్షింపకుండ కూర్చిన డాక్టరు కేసరిగారి వాఙ్మయాభినివేశము చాల శ్లాఘ్యమైన దని నావిశ్వాసము.

పుస్తకము చివఱను పూజాపురస్కారములను చేసికొని తరింపగోరు తపస్వీమతల్లులకు అనుకూలముగా పూజాకల్పమును కూడ చేర్చి ఇద్దానికి మఱింత వన్నె చేకూర్చియున్నారు. మొత్తముమీద ఈచిన్నివ్యాసమును మొదలునుండి చివఱదనుక వీక్షించినచో, కేవల మొక్క తులసిని గుఱించి మాత్రమే ఏవోనాల్లుముక్కలు వ్రాసినింపుట డాక్టరుగారి యుద్దేశము కాదనియును, తాగాయతీనుండి ఈతులసియొక్క

మాహాత్మ్యప్రభావాదులను మనలో అధికారి తారతమ్యమును బట్టి, ఎట్లెట్లు గౌరవించుచు వచ్చుచున్నారో, వివరించుటయును, తన్మూలమున నేటికాలమున లుప్తమై పోవుచున్న యీసదాచారమును మన గృహలక్ష్ములు మఱల పునరుద్ధరించి పూర్వౌన్నత్యమునకు హైందవుల గృహస్థాశ్రమమును గొనిపోవలయు నని సూచించుటయు నైనట్లు కన్పించును.

ఈ యాదర్శము చాల ప్రశంసార్హమైనదే యగు ననుట కెట్టిసందియమును లేదు. దయాళు వగు భగవానుడు వీరి యీ యుద్యమమునకు అనుకూల పరిస్థితుల గల్పించి సర్వతోముఖ మగువ్యాప్తిని అనుగ్రహించి, తద్ద్వారా ఆంధ్రదేశపు సౌభాగ్యము నినుమడింపఁజేయుగాక.

ఓం స్వస్తి.

చెన్నపురి.   పంచాగ్నుల. ఆదినారాయణ శాస్త్రి.

గ్రంథకర్త విజ్ఞప్తి.

'పెరటిచెట్టు మందుకు రాదు' అనులోకోక్తి జ్ఞాపకమువచ్చి తులసి మొక్కను గురించి మొదట వ్రాయఁ దలచితిని. భారతీయులకు తులసి మొక్కను గురించి ఆదికాలమునుండి పరిచయము గలదనుటకు హిందూవైద్యశాస్త్రములు, పురాణములు, భాగవతాది గ్రంథములు మనకు ప్రమాణములుగనున్నవి. ఈ తులసి మాహాత్మ్యము సామాన్య జనులుకూడ గ్రహించుటకు తులసిబృంద శ్రీ కృష్ణతులాభారము ఏకాదశి మాహాత్మ్యము అను నాటకములను రచించి దేశమున ప్రదర్శింపుచున్నారు. వైద్యులకు, భక్తులకు, పతివ్రతలకు పరమోత్కృష్టమైన ఓషధీరత్నము తులసి మొక్కకన్న మరియొకటి గానరాదు.

జనసామాన్యమునకు అతిసులభముగ నెక్కడనన్న నక్కడ లభించునది తులసి మొక్క. మనలో పసిబిడ్డలు కూడ తులసిమొక్కలను గుర్తింపఁ గలరు.

హిందూమతమునకును, ఆరోగ్యమార్గములకును ఆచారములకును గల అన్యోన్యసంబంధములను వెలిబుచ్చుట యే నాయుద్దేశ్యము. హిందూదేశము మతావేశముతో గూడికొని యున్నందున మతమున లేని విషయములను మన వారు అంతగా పాటింపరు. గనుకనే ఆర్యులు మతమునందే వైద్య

మును ఆచారములను పొంకముగ నిమిడ్చి వ్రాసియున్నారు. హిందూమతాచారములను బొత్తుగ నశింపఁజేయకుండ ఆచరణలో బెట్టి పురుషులను మేల్కొలుపుచుండు స్త్రీలు యిప్పటికిని అనేకు లున్నారు. అట్టి తల్లులకు మనమందఱము కృతజ్ఞులమే. సులభ సాధ్యమైన ఓషధులయందు మన వారికి నిర్లక్ష్యము. కష్టసాధ్యమైన వాటియందు నమ్మకము హెచ్చు. ఈ పొరపాటును మాని మనదేశమున సులభముగ లభించు ఓషధద్రవ్యములతో కావలసినంత మానవసేవ చేయవచ్చునని యీ వ్యాసమును వ్రాసి ప్రజలకు తెలుపుచున్నాను.

మరుసటి వ్యాసము బిల్వమువేములను గురించి వ్రాయ దలఁచితిని.

ఈతులసిమహిమ లోకమున నెన్నివిధములుగ వ్యాపించియున్నదో తెలుపుటకు తులసి వైద్యము, తులసి పురాణము తులసి పాటలు, తులసి గోవింద నామములు తులసి అనుభవ ప్రయోగములు, తులసిపూజ వీటిని కొన్నిటి నిచట ఉదాహరణములుగ నీయగల్గితిని. ఆంధ్రదేశమునందలి భక్తిశ్రద్ధలు గల నా సోదరీమణులు ప్రతిదినము తులసిపూజ చేసికొని శ్రేయస్సు నొందుట కనువగునట్లు చివఱ కల్పమును కూడ చేర్చియున్నాను. భక్తులు పాడుటకు తులసిని గురించిన విషయములు మఱియెన్నియో యుండ వచ్చును.

తెలిసినవారు నాకు దెలిపిన వందనములతో నందు కొని రెండవ కూర్పునందు వాని నెల్లను చేర్చెదను.

ఈ విషయమున నాకిది ప్రథమ ప్రయత్నము; కావున లోపములు క్షంతవ్యములు.

కేసరీ కుటీరము,
మద్రాసు.

ఇట్లు విధేయుఁడు,
కే. యస్. కేసరి.

ఈ చిన్ని కృతిని

సనాతనస్త్రీ ధర్మనిర్వహణాసక్తులనిపూజావ్య గ్రహృదయ,

భక్తివినమ్ర అగు

నాసహధర్మచారిణి, సౌ. కనకమ్మకు

అంకిత మిచ్చుచున్నాను.

గ్రంథకర్త.

తులసి.

హిందూదేశ మందంతటను తమ గృహములందును, తోటలయందును దొడ్లయందును తులసిచెట్లను నాటి హిందూదేశ స్త్రీలు కడుశ్రద్ధాభక్తులతో బూజించుచున్న విషయమెల్ల రెఱుంగుదురు. తులసిదళము విష్ణుమూర్తికి ప్రియ పదార్థము. ఆయుర్వేద వైద్యమున కమూల్యమగు నోషధీరత్నము. తులసి సర్వరోగ నివారిణియనియేగాక, సర్వ పాపముల హరించునది యును, అకాలమృత్యువు నావలకుఁ బాఱఁద్రోలునదియు, దారిద్ర్య దేవతను దఱుమునది యనియుఁ గూడ హిందువులు గాఢముగ విశ్వసింతురు. ఈతులసీమాహాత్మ్యమును భారతీయులేగాక పాశ్చాత్యులు కూడ గ్రహించి యున్నారు.

హైందవ స్త్రీలు తమ పాతివ్రత్యముల గాపాడుకొనుటకు తులసితోటల నిర్మించి ఉదయములయందు కడుంగడు శ్రద్ధాభక్తులతో పూజించెదరు. తులసి తీర్థమును సేవించెదరు. తులసి పూసలను స్త్రీ పురుషులు కంఠసీమల ధరింతురు. హరివాసవ్రతమునందు తులసితీర్థముతోడ నుపవసింతురు. పద్మపురాణము నందీ తులసీమాహాత్మ్యము గురించి యెంతయో వ్రాయఁబడి యున్నది. తులసి దేవతలకు సాటిలేని ప్రియ వస్తువు, వైద్యులకు తఱుగని ధనము, స్త్రీలకు పతివ్రతా ధర్మ సంరక్షిణి, భక్తులకు పాప నివారిణియు నై వెలసియున్నది.

భారత దేశమున మృత్యువాసన్నమగు సమయములలో తులసితీర్థమే జీవులకు పావనము జేయు తీర్థముగా నుపయోగింపఁబడుచున్నది. దహన సంస్కారమందును తులసికిఁ బ్రధానస్థానమీయఁబడియున్నది. ఇఁకఁ బాశ్చాత్త్య దేశములకు జెందిన గ్రీసుదేశమున సెంటుబేసిల్ దేవాలయోత్సవ సమయమున క్రీస్తు సమాధిపై నాటఁబడిన తులసిచెట్ల దళము లెంతయో పవిత్రవంతములుగఁ బరిగణింపఁ బడుచున్నవి. ఆ దళముల కొన్నింటి సంగ్రహించి యెంతయో భక్తితో మహాప్రసాదముగ భావించి, అందఱును కొంచెముకొంచెముగ నారగింతురు. తరువాతఁ గ్రిమికీటకసంబంధములగు జాడ్యములు రాకుండుటకును, ఎలుకలు దోమలు మున్నగునవి యింటఁ జొరఁబడకుండను జేయుటకై కొంత తులసిని యింటి ముంజూరులం దుంచెదరు. ఈ యాచార మిప్పటికిని మన దేశమునందువలెనే, గ్రీసు దేశమునందును గలదు.

తులసిమహిమలును, ప్రాముఖ్యమును నిన్నిన్నియనియు నింతింతదనియుఁ జెప్పనలవిగానివి. తులసితో సమానమైనది మఱొకటిలేదు. ఇంతటిమహిమలను గలిగియుండియును, అతి సులభముగ లభించునదై యున్నది. ఇట్టి దివ్యౌషధమగు తులసి వలనిలాభములను మన భారతీయులు పూర్తిగ ననుభవించుచున్నారా యని మనము సంశయింపవలసి వచ్చుచున్నది.

విష్ణువల్లభ, పావని, హరిప్రియ, అపేతరాక్షసి, భూతఘ్ని, భూతపత్రి, అమృత మున్నగు నామములు గలిగియున్న తులసి

యొక్క ప్రభావము చాలవరకా యా నామముల వలననే తెలిసికొననగును.

ఈ యోషధియొక్క వీర్యము లేక రసమునం దుష్ణ మెక్కుడుగనున్నది. ఇది జ్వరమును కఫవాతములను హరించును. క్రిమి జాడ్యముల నశింప జేయును. ఇది పసిపాపలకు తఱుచుగ వచ్చెడి కఫజాడ్యముల నణఁచుటలో చింతామణి వంటిది. పిల్లల తల్లులీ యోషధిరాజపు ప్రభావము నెఱింగిన యెడల పసిబిడ్డలకు వచ్చు రోగముల నేవైద్యుని సహాయము లేకుండగనే, స్వయముగ నివారణ చేసికొనవచ్చును. దీని నుపయోగించునపుడు, తక్కిన యౌషధములలోవలె పరిమాణ మెక్కువయైనను తక్కువయైనను లేనిపోని యపాయము లేవియు రాఁజాలవు.

మన భారతదేశమున మతము, వైద్యము, విధ్యుక్తధర్మములు, పరిశుభ్రత అనునివి యన్నియు నొకదానితో నొకటి చాల నేర్పుతోఁ జేర్పబడి యున్నవి. అన్నింటికిని మతముతోడి పరిపూర్ణమైన సంబంధ మున్నది. మనకు మతమునందే ఆచారము. మతమునందే పరిశుద్ధత. మతమునందే వైద్యము. ఇట్లు ఒకదానితో నొకటి గలసి ప్రతిదినమును మనము చేయుకార్యముల యందలి యర్థమునైనను గ్రహింప వీలులేకుండనుండుట వలన మన మన్నింటియందును నిమిడియున్న నిజకళల నెరుంగకుండ, నర్థము లేనిచేతల నసంపూర్తిగ నొనరించుచున్నారము. బాగుగ నాలోచించి చూచినచో, మనకు దైవారాధనము

నందు కూడ మన ఆరోగ్యమునకు సంబంధించిన వైద్యవిధులే అతిసున్నితముగా, ననాయాసముగా, సులభరీతితో, పొందు పరుపబడి యున్నటుల తెలియగలదు. ఇందుల కిట కొన్ని యుదాహరణములఁ జెప్పెదను.

1. తులసితీర్థమును ప్రతిదినమును సేవించిన గర్భమందు జనించు క్రిమికూటము నశించుననియు, కఫాదిజాడ్యము లంతరించు ననియు, జెప్పుటకు మారుగ, సామాన్య జనముచే సమ్మతింపఁ జేయుటకై తులసితీర్థమును సేవించుటచే నకాలమృత్యువు సంభవింప దని చెప్పియున్నారు.

2. ఏకాదశినాఁ డుపవాసముండిన వాత పిత్త కఫదోషములు హరింపఁబడి, నజీర్ణవ్యాధులు నశించుననియు చెప్పుటకు మారు హరిసాన్నిధ్యము కలుగునని చెప్పినచో చాలమంది నమ్మెదరు.

3. సూర్యకిరణస్నాన మాచరించుట వలన కుష్ఠుమొదలగు చర్మ వ్యాధులు నశించి రక్తము పరిశుద్ధమై ఆరోగ్యాభివృద్ధి యగునని చెప్పుటకంటె బ్రహ్మర్షు లయ్యెదరని చెప్పిన నెక్కుడుమంది ఆచరింతురు గదా.

4. ప్రాతఃకాలమున శీతలోదక స్నానముచేసినచో మలబద్ధకము, కండ్లుమంట, బుద్ధిమాంద్యము మున్నగునవి పోవునని యనుటకన్న ప్రాతఃకాలమున శీతలోదకస్నానమువలన వైదికశిఖామణు లును, ఆస్తికులు నయ్యెదరనిన చాలమంది నమ్మెదరు.

5. జఠరాగ్ని మందగిలి క్రిమికూట సంబంధమగు జాడ్యములు చెలరేగెడి కార్తికమాసమునందు ఒకపూట భోజనము చేసిన ఆరోగ్యముగ నుండునని చెప్పుటకంటె, కార్తికవ్రతము నవలంబించి నక్షత్ర దర్శనము జేసి తుమ్మిపూలతో శివుని ఆరాధించి తుమ్మిపూవుల తీర్థమును పుచ్చుకొని తుమ్మి కూరతో భోజనము చేసినచో శివసాన్నిధ్యము సిద్ధించు ననినచో నమ్మెదరు.

* తుమ్మిచెట్టు:—మన దేశమున సామాన్యముగ లభించెడి యీ తుమ్మిచెట్టుతో అనేక ఔషధములు, మంత్రములు, తంత్రములు చేయబడుచున్నవి. మొండి జ్వరములఁబోగొట్టుటకై మాంత్రికులు చేతికి కట్టు వరుసఆకు అను రహస్యపు మూలిక ఇదియే.

6. పోలేరమ్మ, మారెమ్మ మొదలగు అంటుజాడ్యములకు 'వేపచెట్టు పూజ, వేపాకు ప్రసాదము' ఇది యిప్పటికిని మన దేశమునఁ గానవచ్చు నాచారమై యున్నది గదా!

* వేపచెట్టు:—అంటుజాడ్యములు విషక్రిమి కూటముచే కలుగునవి. ఈక్రిమికూట సంబంధములగు వ్యాధులను నశింపజేయుటలో యీ వేపచెట్టు అగ్రస్థానము నాక్రమించి యున్నది. తీటకురుపు మొదలుకొని, కుష్ఠువ్యాధి వరకు వేపచెట్టుయొక్క పదార్థములవలన గుదుర్పనగునని ఆయుర్వేద శాస్త్రమునందు చెప్పబడియున్నది.

7. తామ్రలోహముయొక్క క్రిమి నాశనశక్తిని పాశ్చాత్త్య వైద్యులు ఇప్పుడిప్పుడే గ్రహించుచున్నారు. భారతీయులు వేదకాలమునందే తామ్రమునందలి గుణములను పరిపూర్ణముగ నెఱుంగఁ గలిగిరి. జలము త్రాగుటకును, వంట జేయుటకును, సంధ్యావందనాది నిత్యకృత్యము లాచరించుటకును, దేవపూజలు సల్పుటకును తామ్ర పాత్రలనే యుపయోగించవలసినదిగ మన శాస్త్రములలో విధింపఁబడియున్నది. భూతప్రేతపిశాచ యక్షరాక్షసాది గ్రహ పీడలఁ బారద్రోలుటకై రాగి యంత్రములను రాగితాయెతులను మంత్రవేత్త లిప్పటికిని కట్టుచున్నారు. పసిబిడ్డల కక్కువాయి దగ్గులకు నీళ్ళ విరేచనములకు వాంతులకు, రాగి తాయెత్తులను బిడ్డల మొలలలో గట్టు నాచారము మనదేశమునందంతటను గలదు. పైని పేర్కొనఁబడిన విషయము లన్నింటియందును మంత్రబలముకంటెను తామ్రము యొక్క శక్తియే ప్రధానమై యున్నదనుట ముఖ్యముగా గమనింపదగిన యంశము. స్వచ్ఛమగు తామ్ర లోహము మనుజుని శరీరమునకు తాకుచుండినచో క్రిమిజాడ్యము లనేకము చేరఁజాలవని తెలుపుటకై కొన్ని దృష్టాంతములు గలవు.

ఈప్రకారము చర్చించినచో, మన మతాచారములకును ఆరోగ్య శాస్త్రమునకును సంబంధములైన అనేకాంశములఁ

బేర్కొనవచ్చును. హిందూ మతాచారములు ఆరోగ్య శాస్త్రాదులతో దట్టముగా పెనవైచుకొని యున్నవి. వీనిని విడదీయుటకు సాధ్యముగాదు.

ఇరువది వత్సరములకు పూర్వము "లండన్ టైమ్సు" పత్రికయందు మేజర్ లారీ మోర్ (Major H.D. Larrymore R. A. Political service in the Northern Nigeria.) అను నాంగ్లశాస్త్రవేత్త భారతదేశమున విచ్చలవిడిగాఁ బెరుగు నీ తులసీ మాహాత్మ్యమునుగూర్చి యొక వ్యాసమును వ్రాసెను. ఈ వ్యాసము ప్రకటింపబడినవెంటనే ప్రాచ్యపాశ్చాత్త్య దేశములయం దీయోషధిని గురించిన చర్చలనేకము జరిగినవి.

ఆకాలమున మలేరియా జ్వరముల గురించియు దోమల గురించియు శాస్త్రవాదములు బెక్కులు జరుగుచుండెను. వైద్యవేత్తలందఱు నేదియేని విరుగుడు కనిపెట్టవలయునని ప్రబల ప్రయత్నములజేయుచుండిరి. మేజర్ లారీ మోర్‌గారు మలేరియా జ్వరములకు పుట్టినిల్లైన పడమటి ఆఫ్రికా ప్రాంతమున నివసించు దినములలో తమ బంగళాచుట్టును తులసి వనము వేయుటవలన తమ కుటుంబము వారందఱకు నీ జ్వరములు రాకుండ నుండెననియు, దోమలా ప్రాంతమున నశించినవనియు స్వానుభవమును తెలిపి యుండిరి. వీరి యభిప్రాయమును సర్ తిసల్‌టన్ డైయ్యరుగారును, (Sir W. Thiselton Dyer Keu Official) సర్ కింగ్ హెర్మెస్ గారును

(Sir C. A. King Harman, Governer of Serra Leone.) ఆమోదించిరి.

ఒక సమయమున సర్ జార్జి బర్డువుడ్ గారు తులసి చెట్టువలన దోమలు నశించునని పూర్వకాలముననే భారతీయులు కనిపెట్టియున్నారని నుడివి యున్నారు.

బొంబాయి విక్టోరియా తోటలందు అల్బర్టు వస్తు ప్రదర్శనశాలను నిర్మించు కాలమున పనివాండ్రు చాలమంది మలేరియా దోమలు కుట్టుటవలన జ్వరములచే బాధపడుచుండెడి వారు. ఆ యుద్యాన వనముయొక్క మేనేజరు హిందువుండగుటచే తులసిచెట్టు నందలి మంచినిగ్రహించి ఆ ప్రదేశమునందంతటను తులసి వనమును వేయించెను. కొలది దినములకే అందఱ జర్వములును తగ్గిపోయినవి. అంతటితో మరల నా జ్వరముచే బాధపడు వారలే అచ్చోట లేక యుండిరి. నాటి నుండియు దోమలు కూడను తగ్గినవి.

మహారాష్ట్ర దేశమందలి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రములలో పండరిపుర మెంతయు నగ్రగణ్యా మైనదియను విషయమెల్లరెఱింగినదే. ఈ పండరిపురమున పండరినాథుని దేవాలయ ప్రాంతమున విశాలమగు తులసి వనములున్నవి. ఆ నగర మెప్పుడును, యెంతమంది యాత్రికులు దేశదేశములనుండి వచ్చియున్నను ఆరోగ్యవంతముగనే యుండును. ఇదియుగాక నా యూరియందు ప్రతియింటను తులసితోట లుండును. ఈతులసి వనముల వలననే యీస్థల మెంతయు నారోగ్యముగ నుండు

నని సర్ జార్జి బర్డువుడ్ **(Sir George Bird Wood)** గారు చెప్పియున్నారు.

తులసియొక్క గుణగణముల బాగుగ గుర్తించిన పాశ్చాత్త్యులు నేడీయోషధిని బాగుగ పరిశీలించి అందుండి అత్యంతోపయుక్త మగు థైమాల్ **(Thymol)** అను నొక పదార్థమును ప్రస్తుతము తయారు చేయుచున్నారు. ఈ పదార్థము. ఈ తులసిచెట్టునందు ముప్పదిరెండు భాగము లున్నదని తెలియుచున్నది. ఈ థైమాల్ పదార్థము క్రిమి కూటముల నిర్మూలముం గావించుటలో నెంతయు నుత్కృష్టమైనది.

పాశ్చాత్త్య వైద్యులు ఈ థైమాల్ యను ఓషధిని కొక్కిపురుగుల వ్యాధికి **(Hook worm disease or Anchylostomiasis)** ప్రధాన ఔషధముగ వాడుచున్నారు. ఈ థైమాల్ ఓమమునందును, తమలపాకులయందును, ఓమము వల్లి యను ఒక చిన్న చెట్టునందును విశేషముగనున్నది.

తులసి భేదములు.

ఈ తులసిచెట్లయం దెన్నియో రకము లున్నవి. ఎన్నియో భేదము లున్నవి. వాటి నుపయోగించువారు ఏవిధమగు తులసి యేయే వ్యాధుల నివారించునో, యెందులకుఁ బనికి వచ్చునో ముందుగ గమనించ వలసియున్నది. తులసి చెట్లయందుగల భేదముల గమనించుటకై కొన్ని యాధారముల నిటఁ బొందుపరచుచున్నాఁడను.

భారతదేశమునందు తులసిచెట్టు నెఱుఁగనివా రుండరు. తులసిచెట్లలోఁ గృష్ణతులసి, లక్ష్మీతులసి, రామతులసి, భూతులసి, అడవితులసి, మరువకతులసి, రుద్రజడతులసి యను భేదము లున్నవి. సాధారణముగా హైందవ గృహములు కృష్ణ, లక్ష్మీతులసులనే పెంచి పూజించుచున్నవి. ఔషధప్రయోగములయం దన్నిజాతుల తులసిచెట్లును వాడఁబడుచున్నవి.

నల్లతులసికి **Ocimum Sanctum or Holy or Black Basil** కృష్ణతులసి, కృష్ణమల్లిక, కృష్ణాక, బహుమంజరి, విష్ణువల్లభ, శూలఘ్ని, కాలమాలా, కరాళ, యనుసంస్కృతనామములును, నల్లగగ్గెర యను తెలుఁగునామమును గలవు.

తెల్లతులసికి **Ocimum Villosum or white Basil** శ్వేతతులసి, గౌరి, సితార్జక, అర్జక, శ్యామ, భూతఘ్ని, సురస,

యనెడి సంస్కృత నామములును లక్ష్మీతులసి, తెల్లగగ్గెర యనెడి తెలుఁగుపేర్లును గలవు. తెల్లనల్ల తులసులయందు వర్ణభేదమొకటిదక్క గుణభేద మిసుమంతయేనియుఁ గానరాదు.

కృష్ణతులసిగాని, లక్ష్మీతులసిగాని భూసారము ననుసరించి మూఁడు నాలుగడుగుల యెత్తువరకును బెరుగును. ఈ తులసికి ఆకులును వెన్నులును విశేషముగ నుండును. కాడలమీఁద తెల్లని నూఁగు యుండును. ఈ చెట్టు కొమ్మలు నలుప్రక్కల విస్తరించుటవలనఁ జూచుటకు గుజ్జుగఁ గానుపించును.

రామతులసికి **Ocimum Ballatum or Large Basil** సంస్కృతమున కుఠేరక, కఠింజర, కరపత్ర, బిల్వగంధ యనెడి నామములు గలవు. దీనినే తెలుఁగున పెద్దతులసియనియు, నీరుతులసియనియు, పిలచెదరు. ఈ చెట్టు మూఁడడుగులకన్న నెక్కుడెదుగదు. తెల్లతులసి వెన్నునకును రామతులసి వెన్నునకును భేదములేదు. దీని యాకులును వాసన, రుచి, కారము గలిగియుండును. ఇది ముఖ్యముగ కొండచరియలయందుఁ బెరుగును. ఈ తులసి మశకములను జేరనియ్యదు.

నేల తులసికి **Ocimum Pilosum** భూతులసి, బర్బర, తీక్ష్ణ, తీక్ష్ణగంధ, సుముఖి యను సంస్కృతనామములు గలవు. ఈ తులసియే వైద్యమున నెక్కుడుగ నుపయోగింపఁబడుచున్నది.

అడవి తులసిని **Ocimum Caryophyllatum or wild Basil** వనబర్బరక యని పిలతురు. ఇది కృష్ణతులసిశాఖలోఁ జేరినది. ఇది చిన్న మొక్కగనే యుండును. అడవులయందును, కొండలయందును విశేషముగ పెరుగును. దీని వీర్యము నల్లతులసి వీర్యముకంటెను ఘాటుగ నుండును.

మరువకతులసి, **Ocimum gratissimum or Sweet marjoram** లేక మరువమునకు సంస్కృతమున గంధతులసి, ఫణిజ్జక, ప్రస్తకుసుమ, పత్రపుష్ప, క్షుద్రపత్రతులసి, అల్పపత్రితులసి యనెడి నామములు గలవు. ఈ మరువక తులసి భూసారము ననుసరించి ఒకటి లేక ఒకటిన్నరయడుగు యెత్తువరకును యెదుగును. దీనిని చాల ప్రదేశములందు ప్రత్యేకముగ పైరుబెట్టి పెంచుచున్నారు. మరువమును, తులసిని బిల్వపత్రములతోఁ బాటు దేవుని నారాధించుటయం దుపయోగ పరచుచున్నారు. సుగంధ సంయుతమైయున్న యీ మరువక తులసితో స్త్రీలు తమ కేశదామముల నలంకరించుకొనుచున్నారు.

మరువకమందు తెలుపు, నలుపు రకములున్నట్లు ఆయుర్వేద శాస్త్రమందలి యీక్రింది శ్లోకమువలన దెలియుచున్నది. ఈ రెంటియందును ఔషధములయం దుపయోగించుటకు తెల్లదియే శ్రేష్ఠమని కూడ గ్రంథస్థము గావింపఁబడియున్నది.

శ్లో॥ ద్విధా మరువకః ప్రోక్తః శ్వేతశ్చైవ సితోవరః।
శ్వేతో భేషజకార్యస్స్యా దపర శ్శివపూజనే॥

రాజనిఘంటుః

రుద్రజడతులసికి, **Ocimum Basilicum or Sweet Basil** రుద్రజట, జటావల్లి, సుగంధ, బృహత్ఫణిజ్జక, సురభి యను నామములు కలవు. దీనినే హిందీభాష యందు సబ్జయని పిలుతురు. ఇదియు కొంచెము సుగంధయుతమై యుండును.

భారతీయ వైద్యశాస్త్రమందు పలురకముల తులసిచెట్లయొక్క గుణగణములు, విపులముగ వ్రాయఁబడియుండినను, ప్రస్తుతము నేనీ చిన్ని గ్రంథమున పలురకముల తులసిచెట్లయొక్క ఉపయోగములను కొంచెము కొంచెముగ వ్రాయుచున్నాఁడను.

సాధారణముగఁ దులసిచెట్టు ఆరోగ్యమును సూచించును. ఆరోగ్యము నొసఁగును. వివిధరకముల తులసులయొక్కయుపయోగముల నాయుర్వేద శాస్త్రములయాధారముమీఁదను స్వానుభవముపైనను ఇట నుదాహరించుచున్నాఁడను.

వైద్యశాస్త్రము.

ధన్వంతరి.

తులసీ లఘు రుష్ణాచ రూక్షా కఫవినాశినీ ।
క్రిమిదోషం నిహన్త్యేషా రుచికృ ద్వహ్నిదీపనీ ॥

ఈ తులసి చిన్నచెట్టుగాను, ఉష్ణమును కలిగించునదియుఁ గఠినమైనదియును కఫమును తగ్గించునదియును, పురుగులఁ జంపునదియును అరుచిని పోగొట్టునదియునై ఆకలిని గలిగించును.

ఫణిజ్జకో హిమ స్తిక్తో రూక్షః కఫవినాశనః ।
రక్తహరస్తథా హన్తి సుఘోరం క్రిమిజం విషం ॥

ఫణిజ్జకమను తులసి చల్లగాను చేదుగాను కటువుగాను కఫమును పోగొట్టునదియును దుష్టరక్తమును పోగొట్టునదియునై భయంకరమైన తేలు పాము విషముల బోగొట్టును.

మరువకః కఫహారీ రుచ్యో ముఖసుగంధకృత్

మరువకము కఫమును పోగొట్టును. రుచిని గలిగించును. నోటికంపును బోగొట్టి పరిమళమును గలిగించును.

అర్జకః శీతల స్తిక్తః శ్లేష్మామయ వినాశనః ।
ద్వివిధంచ విషం హన్యా ద్దుష్టరక్తవినాశనః ॥

అర్జకము చల్లగాను చేదుగాను శ్లేష్మరోగమును పోగొట్టునదిగ నుండును. రెండువిధములైన కృత్రిమాకృత్రిమ విషముల నిది హరించును. దుష్టరక్తమును బోగొట్టును.

కుతేరకా స్సుగంధా స్స్యుః కటుపాకరసా స్స్మృతాః ।
పిత్తఘ్నా లఘు రూక్షాశ్చ తీక్ష్ణోష్ణాః పిత్తవర్ధనాః ॥
పిత్తకృత్ పార్శ్వశూలఘ్నః సుముఖః సముదాహృతః ।
కఫానిలవిష శ్వాస కాస దౌర్గంధ్యనాశనః ॥

కుతేరకములు మంచి పరిమళముఁ గలిగియు, పిత్తరోగములను బోగొట్టియు, ఉష్ణమును పిత్తమును వృద్ధిపరచియు, పార్శ్వపు నొప్పులను పోగొట్టును. కఫముచేతను వాతముచేతను విషముచేతను శ్వాసకాసరోగములచేతను గలిగిన దుర్గంధములను బోగొట్టునని చెప్పబడి యున్నది.

రాజనిఘంటువు.

తులసీ కటుకా తిక్తా హృద్యోష్ణా దాహపిత్తకృత్ ।
దీపనీ కుష్ఠకృచ్ఛ్రాస్ర పార్శ్వరుక్కఫవాతజిత్
శుక్లా కృష్ణాచ తులసీ గుణైస్తుల్యా ప్రకీర్తితా ॥

తులసి కొంచెము కారముగను చేదుగను అందముగను ఉష్ణముగను, దాహము కలిగించి పిత్తమును కలిగించునదిగను నుండును. నల్లతులసియును, తెల్లతులసియును, గుణములలో నెంతమాత్రము భేదము లేక యుండును.

భావప్రకాశము.

బర్బర త్రితయం రూక్షం శీతం కటు విదాహిచ ॥
తీక్ష్ణారుచికరం హృద్యం దీపనం లఘుపాకి చ ।
పిత్తలం కఫవాతాస్ర కండూ క్రిమివిషాపహం॥

పరుషములైన యాకులుగల మూడువిధములైన బర్బర తులసి కారముగాను దాహము కలిగించునదిగాను రుచిని గలిగించునదిగాను మనోహరమైనదిగాను ఆకలి గలిగించునదిగాను, పిత్తకోశమునకు బలము కలిగించునదిగాను కఫరోగము వాతరోగము రక్తస్రావము, తీట పురుగులవలనగలుగు జాడ్య దోషములను బోగొట్టునదియునై యున్నది.

రాజవల్లభుడు.

తులసీ పిత్తకృ ద్వాతక్రిమిదౌర్గంధ్యనాశినీ ।
పార్శ్వశూలారతిశ్వాసకాసహిక్కా వికారజిత్ ॥

తులసి పిత్తమును కలిగించును. వాతమును పోగొట్టును. పురుగులను హరించును. దుర్గంధము దొలగించును. పార్శ్వశూలకు వేరువిత్తు. అలసటను నిర్మూలించును. శ్వాస కాసరోగముల హరించును. వెక్కిళ్లను, వికారములను తొలగించును.

తులసి చికిత్స.

కఫజనితకాసరోగములకు :—

సక్షౌద్రా కఫకాసఘ్నా సురసస్యాసితస్య చ.

తెల్లతులసి రసముతో కపిలవర్ణమయిన తేనెను కలిపి యిచ్చిన కఫకాసరోగములు నివర్తించును. (చరకము.)

నాసారోగములకు :—

శ్లైష్మికే సురసావాసారసేన విహితం చ తత్.

ముక్కునకు సంబంధించిన శ్లేష్మ రోగమునందు వాసా (అడ్డసరము) రసముతో గలపి సురస తులసీరసములను చేర్చి యిచ్చిన రోగము నివారణ మగును. (హారీత.)

పోథకికి ఫణిజ్జకదళము :—

ఫణిజ్జకరసో నస్యరసైః పోథకినాశనః.

ఫణిజ్జకమనెడు తీక్ష్ణమైన తులసిరసముచే పోథకియ నెడురోగము నశించును. (పోథకి—కంటి రెప్పలమీద లేచెడు మొటిమ.)

నేత్రరోగే :—

వృశ్చికదంశే కుఠేరమూలమ్ :—

దంశే భ్రామణవిధినా వృశ్చికవిషహృత్ కుఠేరపాదగుటికాః.

తులసివేరు నూరి మాత్రచేసి మింగిన తేలుకాటు వలని బాధ తొలఁగును. (చక్రదత్తుఁడు.)

వాతవ్యాధులకు :—

బృహత్ఫణిజ్జకాద్యేన రసేన పరిలేపయేత్ ।
ప్రదేశం వాయునాగ్రస్తం నరస్సమ్యక్ప్రశాన్తయే ॥

వాయువుచే నొప్పులు గలిగియుండు ప్రదేశమున పెద్ద తులసి రసమును పూసినచో వెంటనే యుపశమించును.

శుక్రనామాక్షిరోగే ఫణిజ్జక దళస్వరసః :—

ఫణిజ్జకరసే బీజం పలాశస్య విభావితం
శోషయిత్వా సుపిష్టం తత్ చాంజనా చ్ఛుక్రహృత్ పరమ్.

ఫణిజ్జకరసముతో మోదుగు విత్తనములు నూది కాచి కంటికి పూసికొనినచో కంటిలోని తెల్లచుక్కలు పోవును.

వరటీవిషమునకు ఫణిజ్జకరసము :—

ఫణిజ్జకరసం హన్యా ల్లేపనా ద్వరటీవిషం.

తులసీరసము పూసినయెడల తేలు మొదలగు కొండి గల జాతులవిషములు హరించును. (వంగసేనుఁడు.)

విషమజ్వరములకు :—

పీతో మరిచచూర్ణేన తులసీపత్రజో రసః ।
ద్రోణపుష్పరసో ప్యేవం నిహన్తి విషమజ్వరాన్ ॥
శార్ఙ్గధరః.

తులసిదళముల స్వరసములోఁగాని, తుమ్మిపువ్వుముల రసమునందుగాని, మిరియపు చూర్ణమును కలిపి సేవించినచో విషజ్వరములు నివర్తించును.

కాసశ్వాసములకు :—

" అమృతానాగర భార్ఙీవ్యాఘ్రీపర్ణాశసాధితః క్వాథః ।
పీతః సకణాచూర్ణః కాసశ్వాసౌ జయ త్త్వాశు ॥
చక్రదత్తః ॥

తులసిదళములు, తిప్పతీగె, శొంఠి, గంటుభారంగి ములక వీనికషాయము పిప్పలిచూర్ణముతో సేవించిన శ్వాసకాసములు అతి శీఘ్రముగ నివర్తించును.

పీనసరోగమునకు :—

వ్యాఘ్రీ దన్తీ వచా శిగ్రు సురసవ్యోషసైన్ధవైః ।
పాచితం నాబనం తైలం పూతినా సాగదం జయేత్ ॥
చక్రదత్తః ॥

తులసిదళములు, ములకవేరు, దన్తివేరు, వస, మునగపట్ట, పిప్పలి, మిరియములు, శొంఠి, సైంధవలవణము అను వీనిని కల్కము చేసి నూనెలోఁ బోసి తైలపక్వముగ కాచి పీనసవ్యాధులలో వాడఁగాఁదగును

తులసిదళములను చూర్ణముచేసి నశ్యమువలె (ముక్కుపొడి) పీల్చుచుండినచో పీనస రోగములు నివర్తించును.

విష వైద్యము.

తులసిదళములను తినుటవలన త్రాచుపాము విషము నిర్విషమగుట.

(అనుభవము.)

ఒకమహమ్మదీయ ప్రముఖునకు కలిగిన అద్భుతగుణము.

24—10—26 వ తేది ఆదివారమునాడు సి. ఎస్. సతకు తంబీ మరికయారుగారును, ఎస్. ఇ. ఎస్. అబ్దులుకరీంగారును చెన్నపురినుండి మోటారుకారులో కంచికిని శ్రీపెరంబూదూరుకును మధ్యనున్న పిళ్లసత్రము అడవికి వెళ్లిరి. అచట మరికయారుగారు జోడునాళముల తుపాకిని ప్రేల్చుచు పక్షులను వేటాడుచుండెను. కరీంగారును, చాఫరును కొంతదూరములో నుండిరి. మోటారుకారును రెండుఫర్లాంగుల దూరమునం దుంచిరి. తుపాకి శబ్దమువిని ఒక పెద్ద త్రాచుపాము అధికాగ్రహముతో నచటికి వచ్చెను. అది దగ్గరకు వచ్చువరకును మెరికయారుగారు చూడనేలేదు. మెరికయారుగారు పొట్టిలాగును తొడిగియుండుటచే మోకాళ్లు కనబడుచుండెను. ఆ త్రాచుపాము తటాలున ఎడమమోకాలిపై కాటువేసెను. ఆయన వెంటనే క్రిందపడిపోయి తొడను నొక్కి పట్టి తక్కిన

వారిని పిలిచెను. వారిద్దరును రాగానే తొడమీద నొక తువాలును బిగించి కట్టుడనగా వారటుల కట్టుకట్టిరి. అచట గాయముచేయుడనగా వారు చేయజాలకపోయిరి. అందువలన మెరికయారుగారే గాయమును చేసుకొనెను. అంతలో ఆపాము మరల మీదికి రాగా ఆయన ధైర్యమును చిక్కబట్టి లేచినిలిచి తుపాకిని గురిపెట్టికాల్చి దానిని చంపెను. అచటి వ్యవసాయదారులకిది తెలుపగా వారు మోటారుకారు మీద నచటికి సమీపమునందున్న యొక వృద్ధునికడ కేగిరి. అతడు తాను కట్టుకొన్న పంచెను చింపి పేలికను మెడమీద వేసి (తనమెడమీదనో మెరికయారుగారి మెడమీదనో స్పష్టముగా తెలియలేదు) ఏదో మంత్రమును జపముచేయసాగెను. తులసీదళములను విస్తారముగా మెరికయారుగారిచే తినిపించెను. అందువలన విషము పూర్తిగానిర్విషమైనది. (ఆంధ్రపత్రిక)

తులసి భయంకరమైన తేలు పాము విషములను పోగొట్టునని ఆయుర్వేదమున ధన్వంతరి చెప్పియేయున్నాడు.

హిందూదేశము పలువిధములైన సర్పజాతులకును సర్వవిషచికిత్సలకును పూర్వకాలమునుండి ప్రసిద్ధిజెంది యున్నది. సర్పవిష చికిత్సలు రెండువిధములుగ నున్నది. మొదటిది మంత్రము. రెండవది ఓషధివైద్యము. ఈ రెండు చికిత్సలలోను మంత్రచికిత్సప్రభావమే హెచ్చుగ నున్నది.

సర్పవిషచికిత్సామహత్త్వమును గురించి నలుగురు చేరిన చోట మాట్లాడునపుడు ఒక్కొక్కరు చిత్రవిచిత్రము లైన కథలను జెప్పఁదొడంగెదరు. మన దేశమునఁ బ్రతిగ్రామము నందును పాముమంత్రగాండ్రు గలరు. క్రొవ్విన త్రాచుపాములను అనాయాసముగ మంత్రతంత్రములచే స్వాధీనపఱచుకొనువా రనేకు లున్నారు. దేశముయొక్క శీతోష్ణాదిస్థితుల ననుసరించి సర్పములకు విషము హెచ్చుతక్కువలుగ నుండును. చలిప్రదేశ మగునీలగిరి ప్రాంతములలోనుండుపాములకు తేళ్లకు విషవీర్యము తక్కువ. ఉష్ణప్రదేశ ప్రాంతములలోని వాటికి విషము మిగుల క్రూరముగ నుండును. పడమటి కనుమల ప్రాంతములనుండు మళయాళరాజ్యము క్రూర సర్పములకును సర్పచికిత్సలకును ప్రసిద్ధిఁగాంచియున్నది. కొచ్చి సంస్థానపు ముఖ్యపట్టణ మగు తిరుచూరు జంతు ప్రదర్శనశాలయందు పలుజాతుల సర్పములను చూడనగును. ముఖ్యముగ నిందొక కృష్ణసర్పము గలదు. అనఁగ క్రొవ్విన నల్లత్రాచు. దీని పొడవు సుమారు 10 అడుగు లుండును. మేనిచాయ నలుపుమీఱి మినమినలాడుచుండును. ఈ సర్పనేత్రములు అగ్నికణములను బోలి యున్నవి. సర్పముండు అద్దముల గూడు వద్దకు పోయి మనము అదలించినప్పుడు, తోకను జాడించి మేనువిఱచి పడగను విప్పి బుసకొట్టుచు చింతనిప్పులను బోలిన నేత్రములతోనుండెడి యీకృష్ణసర్పమును చూచినప్పుడు ధైర్య

ముగ నెదుటనిలుచువా రరుదు. ఈ సర్పరాజును చూచుటకు అనేకులు వచ్చుచుందురు. ఈ సర్పమును పట్టితెచ్చినశూరుఁడు మంచి మంత్రవేత్తయట. ఆరుమాసములు పొంచియుండి యీ సర్పమును కడుప్రయాసతో పట్టితెచ్చినట్టు లక్కడి వారు చెప్పుచున్నారు.

సర్పములబాధ మెండుగనుండు స్థలములలోనే విష చికిత్సకులుకూడ మెండుగ నుందురు. అనారోగ్యదేశముననే ఆరోగ్యసూత్రములును అధికము. శీతలదేశమున నుష్ణోపచారములు హెచ్చు. ఇది సృష్టిధర్మము.

ఆయుర్వేద ఓషధి వైద్యమునకు పుట్టినిల్లైన మళయాళ రాజ్యమునవిషచికిత్సకులలో నఖండులున్నారు. కొచ్చిదేశపు రాజులలో నొకరగు కొచ్చుణ్ణితంబురాన్ యనువారు విష చికిత్సయందు నిపుణులు. వీరు ఇప్పటికిని వేలకొలఁది జనులను మృత్యువునుండి దొలఁగించుచున్నారు. వీరు వనౌషధులతోను మంత్రములతోను సర్పవిషములను హరింపఁజేయుచున్నారు. వీరిఖ్యాతి కేరళరాజ్యమంతటను అల్లుకొనియున్నది.

మద్రాసు ప్రాంతమున సదరన్ మరాటా రైల్వే మార్గమునఁ స్టేషన్‌మాస్టరుగానున్న ఒక బ్రాహ్మణుఁడు పేరుగాంచిన పాముమంత్రగాఁడు. దూరదేశములనుండి పాముకఱచినవారి పేరుతో వీరికి తంతె (టెలిగ్రామ్) నిచ్చిన చాలును.

తంతె చేరిన కొద్దికాలములోనే పాముకఱచినవారివిషము నిర్విషమై లేచి కూర్చుండురు. వీరి చికిత్సామహిమను రైల్వే అధికారులు గ్రహించి పాముగఱచినవారి పేరుతో ధర్మార్థముగ ప్రతిస్టేషనునుంచి యీ స్టేషన్‌మాస్టరుకు తంతె యిచ్చుచున్నారు.

హిందూదేశము అనేక శతాబ్దులనుండి విషచికిత్సయందు ప్రసిద్ధిఁజెందియున్న దనుటకు మరియొకవిషయమును గూడ వ్రాసెదను.

"అలెగ్జాండరు ప్రభువు హిందుదేశముపై దండెత్తి వచ్చినప్పుడు హిందూదేశము మహైశ్వర్యముతో తాండవ మాడుచుండెను. సింధునదీప్రాంతముననుండు తక్షశిలా నగరమున విశ్వవిద్యాలయము స్థాపింపఁబడియుండెను. అలెగ్జాండరు ప్రభువు తక్షశిలానగరమునకు వచ్చినప్పుడు, అచ్చటివారు వారితోపోరాడజాలక రత్నఖచితమైన గిన్నెనొకదానిని, అసమానమైన వేదాంతవేత్తలను,మృతజీవులను సజీవులుగ జేయు వైద్యశిఖామణులను, వారలకు కానుకలుగ సమర్పించి సేనాధిపతులతో రాజీ కుదుర్చుకొనిరి. అప్పుడు అలెగ్జాండరు గ్రీకుదేశమునుండి అనేక గ్రీకువైద్యులను తనవెంట హిందూదేశమునకు తీసికొని వచ్చెను. సదరు గ్రీకువైద్యులు విష చికిత్సయందు అసమర్థులుగ నుండిరి. ఆయుర్వేద వైద్యులు విష చికి

త్సలయందు అసమానమగు బుద్ధికుశలతను గనఁబఱచి రాజును మెప్పించి, గొప్ప సన్మానములను గైకొనఁగలిగిరి. హిందూ వైద్యుల విషచికిత్సాప్రభావమునకు గ్రీకుసేనాధిపతులు అచ్చెరువంది, యుద్ధభూములకు హిందూవైద్యులను వెంటబెట్టుకొని పోవుచుండిరి. హిందూదేశముమీఁది దండయాత్ర అంతముకాఁగానే, హిందూవైద్యులను గ్రీకుదేశమునకు పిలుచుకొని పోయి అచ్చటఆయుర్వేద విషచికిత్సను గ్రీకుభాషలో తర్జుమా చేయించి వాడుకొనుచుండిరి."

పాముకాటుకు మందులు.

పాము కఱచిన వెంటనే రోగికి సులభముగాఁ జేయ దగిన కొన్ని చికిత్సల నిచ్చట వ్రాయుచున్నాను.

ఏపామైనను కఱచినవెంటనే కాలయాపనముచేయక గాయము గలచోటుకు నాలుగు వేళ్లకుపైగా గుడ్డపేలికతో గాని, నవారుతోగాని మెత్తని త్రాటితోగాని రెండుమూడు చోట్లలో బిగించి కట్లు కట్టవలయును. అట్లు కట్టుటచే రక్త ప్రసారమునకు కొద్దిగ ఆటంకము కలిగి, విషము శరీరమంతటను వ్యాపింపకుండును. విషముండువరకును కట్టినకట్లను విప్ప కూడదు. పాము కఱచినవానిచేత మిరియములను నమలించి కారము తెలియనియెడల విషమింకను ఉన్నదని తెలిసి కొనవచ్చును. కొన్ని సమయములందు పాముకఱచినచోటును చాకుతో అడ్డముగ గీచి విషరక్తము బైటికి కారిపోవునట్లు చేయుట మంచిది.

గాయముగలచోటును ఎఱ్ఱగ కాలినబొగ్గు నిప్పుతో గాని, యినుముతోగాని కాల్చినయెడల గుణముకలుగును. పాముకాటు రక్తనాళమువరకు పోకుండిన మంచి కార్బాలిక్ ఆసిడ్ (Carbolic acid)ను పైన పూసిన విషము రక్తములోఁ జొరఁబడదు. చేతివ్రేళ్లనుగాని పాదముల వ్రేళ్లనుగాని

పాము కఱచినయెడల, కొన్ని సమయములయందు అవి నఱకబడుటయు గలదు. వైద్యసహాయము లేనప్పుడు నీటిలో ఒక తులము వెలిగారమును కలిపి రోగిచే త్రాగించిన విషము యొక్క వేగము తగ్గును.

1. తులసిరసమును పలుమారు త్రాగించుచు గాయమునకు పూయుచుండిన సర్పవిషము విరిగిపోవును. ఇంటిచుట్టు తులసిచెట్లను, నిమ్మగడ్డిని, ఈశ్వరిచెట్లను నాటి పెంచుచుండినచో పాములు ఇండ్లలో జొరబడవు.

2. వెఱ్ఱిపుచ్చ ఆకురసములో ఉప్పును కలిపి త్రాగించినను త్రాచుపాము విషము వెంటనే విరిగిపోవును.

3. ఈశ్వరిచెట్టు [వాడుకలో ఈసరి యందురు.] సమూలపురసమును ఒక చటాకు ప్రమాణమును త్రాగించిన సర్పవిషము విరిగిపోవును.

4. తుమ్మియాకు రసమును చేతులతో నలిపి, పిండి, కొంత లోపలికి యిచ్చి మరికొంత కండ్లకు కలికమును వేయవలయును. పిండిన పిప్పిని పాము కాటుమీదవేసి కట్టుకట్టవలయును. ఇట్లు చేసిన క్రూర సర్పవిషము విరిగిపోవును.

5. ముళ్లతోటకూర వేళ్లను రాతిమీద మెత్తగనూరి, బియ్యపుకడుగులో కలిపి అందుకొద్దిగ నెయ్యివేసి పాము కఱచిన వానిచే త్రాగించిన విషము నిర్విషమగును.

6. గంజాయి త్రాగువారి మట్టిగొట్టములోని చిట్టము కట్టిన మసిని తీసుకొని సానరాతిమీద పెట్టి కొద్దిగ జలము పోసి మెత్తగ నూరి పాముకాటు లోపలికిపోవునట్లు రుద్దిన విషము తప్పక విరిగిపోవును.

7. తెల్లగన్నేరు వేరును సుమారు తులములో 16 వ పాలును, నూరి నీళ్లలో కలిపి పాము కఱచినవానిచే త్రాగించిన విషము విరిగిపోవును. క్రూరసర్పమైనయెడల గన్నేరువేరు $\frac{1}{4}$ తులమువరకు నుండవచ్చును. గన్నేరువేరు విషమూలికయగుటచే కాలుతులమునకు పైగ నెప్పుడును వాడనేకూడదు.

8. ప్రత్తియాకు రసము 20 తులముల పరిమాణమును పాము కఱచినవాని కిచ్చినచో, విషము విఱిగిపోవును.

9. అత్తిపిందె ఒకటి ముళ్ల తోటకూరవేరు ఒకటి రెండున్నర నల్లమిరియములు వీటిని మెత్తగ నూరి నీళ్లలో కలిపి పాము కఱచినవానిచే త్రాగించిన విషము విఱిగిపోవును.

10. తెల్లజిల్లేడు వేరు పట్టను అర్ధతులమును రాత్రి పట్టిపెట్టిన నీళ్లతో నూరి రోగికి యిచ్చినచో, త్రాచుపాము విషము తక్షణమే విఱిగిపోవును.

11. విత్తనములుగల అరటిచెట్టు వేరుతో మూఁడు మిరియములను కలిపినూరి కొండచిలువ (పాము) కఱచిన వానికి యిప్పించిన విషము విఱిగిపోవును.

12. నేపాళపు గింజలలోనుండు ఆకును మనుజునియుమ్మితో అరుగదీసి పాముకఱచినవాని కండ్లకు కలికము వేసిన సర్పవిషము విఱిగిపోవును. దీనిచేతనే కాటుపడిన స్థలమునందును రుద్దవలయును.

13. ఆకుజెముడు పాలతో పాముకాటును మర్దించవలయును. ఈ వేరుతో మిరియములను కలిపి మెత్తగ నూరి లోపలికి యిప్పించి కొంత గాయమునకు పట్టించిన సర్పవిషము నిర్విషమగును.

14. గోరింతవేరును అరుగదీసి కండ్లలోను ముక్కులలోను పిండిన నాగుపామువిషము విరుగును.

15. గొడ్డు ఆగాకరదుంపను (దీనికి కాయలు కాయవు) కల్కము చేసి నాగుపాము కఱచినవానిచే త్రాగించిన విషము వెంటనే విఱిగిపోవును. ఈ దుంపను అరుగఁదీసి, ఆగంధమును కాటుపైనపూసి మర్దించవలయును.

16. దుష్టపువేరు కల్కమును పాముకఱచినవానిచే త్రాగించిన విషము నిర్విషమగును. ఈ గంధమును కఱచిన చోటున రుద్దవలయును. ఆకురసమును కండ్లలోను ముక్కులలోనుకూడ పిండవలయును.

17. పొడపత్రి (దుష్టుప ఆకుజాతిలో చేరిన యొకవిధమగు తీగ. దీనినే మేషశృంగి యని సంస్కృతమున నందురు)

యను చెట్టువేరును సుమారు అరతులమును తీసుకొని కల్కముగ నూరి పాము కఱచినవానిచే త్రాగించిన సర్పవిషము విఱిగిపోవును. ఈ వేరు గంధమును పాముకఱచినచోటున వేసి రుద్దవలయును. ఇది ఒక తీగె. దీనిని అరవమున సిరుకురంజియని పిలిచెదరు. ఈ యాకును నమిలిన నాలుక మొద్దుబారిపోవును. మిక్కిలి చేదు ఔషధములను త్రాగునపుడు ఈ యాకును ముందుగ నమలి పిమ్మట నౌషధము త్రాగిన, చేదు నాలుకకు తెలియదు. ఈ చెట్టుతో కొందఱు మంత్రతంత్రములను చేసెదరు.

18. నాగమల్లెచెట్టువేరు అరతులమును తీసుకొని కల్కము చేసి రోగిచే త్రాగించిన పామువిషము నివారణమగును.

19. నాగదొండగడ్డ (ఆకాశగరుడగడ్డ)ను సుమారు అరతులమెత్తును నీళ్లలో అరుగదీసి లోపలకిచ్చి కొంత కఱచినచోటఁ బూసిన విషము విఱిగిపోవును.

20. అరటిచెట్టు లేతయూచను సన్నగ నఱికి చక్కగ చితుకగొట్టి పిండినచో రసమువచ్చును. ఆరసమును హేరాళముగ పాము కఱచినవానిచే త్రాగించిన విషము విఱిగిపోవును. ఈరసము యెంతత్రాగిన నంత మంచిది. సుమారు 20

ఔన్సుల రసము వరకును త్రాగవచ్చును. అరటిఊఁచ రసమును త్రాగినందున మనుజునకు ఏలాటి జబ్బును కలుగదు.

పి. శ్రీనివాసాచారియార్, ప్లీడరు, వెల్లూరు యిట్లు హిందూపత్రికకు వ్రాసియున్నారు :—"మాయింటిలో ఒక బాలుని కుడిచేతి నడిమి వ్రేలును పాము కఱచినట్లు నేను కోర్టులో నుండగ కబురువచ్చెను. సంగతి వినినవెంటనే యింటికి పరుగిడితిని. నేను యింటికి చేరులోపలనొక యిరులవాడువచ్చి పాముకఱచిన స్థలమున గ్లాసుపెంకుతో గాయపరచి రక్తము కారునట్లు చేసెను. పాముకఱచిన పిల్లవాడు స్పృహతప్పి పడియుండెను. ఇంటివారు పిల్లవాని నాశవిడిచియుండిరి. ఇట్టిస్థితియందు వెంటనే నేను యింటివెనుక నుండు అరటి తోటలోనికి వెళ్లి, ఒక అరటి చెట్టును నడిమికి నఱికి అందుండి అర్ధటమ్లరు రసమును పిండి వెంటనే పిల్లవానిని త్రాగునట్లు చేసితిని. ఈ రసము త్రాగిన కొద్ది కాలములోపల పిల్లవానికి తెలివివచ్చి క్రమముగ లేచి కూర్చుని విషవిముక్తుడాయెను. ఈ చికిత్స చూచువారికి ఆశ్చర్యమును కలుగచేసెను. కఱచినపాము చంపివేయబడెను. పామును పరీక్షించగ క్రూరమైన విషజాతి పాములలో చేరినదిగ నుండెను. ఈ సమయమునందు యిక్కడనుండిన డిస్ట్రిక్టు సర్జనుగారు, అసిస్టెంటు సర్జనుగారును ఈ చికిత్సలోఁగల మహాత్త్వమును చూచి అచ్చెరువందిరి.

21. సర్పవిషములకు రక్షరేకు :—1. తెల్ల వెఱ్ఱి పుచ్చ వేరు; 2. తెల్లగన్నేరు వేరు; 3. తెల్లదాసాని వేరు; 4. తెల్లజిల్లేడు వేరు; 5. తెల్లగంటెన వేరు; 6. తెల్లమంకెన వేరు (బంధూక); 7. తెల్లసంధ్యమల్లె వేరు (భద్రాక్షచెట్టు వేరు) ఈ యేడు వేళ్లను సంపాదించి, అన్నిటి నొకటిగ చేర్చి రాగితాయెతునందుంచి భక్తిశ్రద్ధలతో పూజించి మొలనుగాని, మెడనుగాని, మణి కట్టునగాని, కుడిభుజమునగాని పట్టుదారములతో కట్టుకొనిన వానిని సర్పములు జేరరావు. ఒకవేళ పాము కఱచినను వీనికి విషబాధ యుండదు.

☞ పైవిధములగు రాగితాయెతులను మేము యథా విధిగ, తయారుచేసి విక్రయించుచున్నాము. వెల రు 2 లు.

22. పాము కఱచిన వెంటనే గాయమును కత్తితో కోసి 10, 15 వడ్లగింజల పొటాసియమ్ పెర్మాంగనేట్ (Potassium permanganate) మందును గాయముమీఁద వేసి రుద్దవలయును.

23. బ్రేసిల్ (Brazil) పట్టణపు ప్రసిద్ధ వైద్యవేత్తయగు డాక్టర్ కొరిస్లానో డిఉట్రా (Dr. Corislano d'utra) యనువారు యీ క్రిందివిధముగఁ జెప్పియున్నారు. "పాము కఱచిన వానిని 30 వడ్లగింజల పరిమాణముగల రసభస్మమును (Calomel)

ఒక ఔన్సు నిమ్మపండ్ల రసమును కలిపి త్రాగించినచో, విషము విఱిగిపోవును. ఈ ప్రకారము ప్రతి రెండుగంటలకొకసారి మూడు మోతాదులు మాత్రము ఇచ్చిన చాలును." మఱియు సుమారు 300 వడ్లగింజల తూనికగల సౌవీరమును దగ్గర నుంచుకొనినవానిఁజూచి పాము పాఱిపోవును. అట్టివానిని పాము కఱచినను అపాయము లేదు.

N. B. ఒక పురాతన వ్రాత ప్రతియందు ఆలసుగంధి వేరును చేతపట్టుకొని త్రాచుపామును సులభముగ పట్టుకొన వచ్చునని వ్రాసియున్నది. పాములను పట్టువారందరు యీ వేరును రాగికడియమునం దుంచుకొని రెట్టకు తొడుగుకొని యుందురఁట. ఈ వేరును గుర్తించుటకు నేను ప్రయత్నించితిని గాని సాధ్యపడదాయెను. ఈ పేరుగల మూలిక ఎవరికైనను తెలిసియుండిన దెలుపఁగోరెదను.

కృష్ణతులసి :—Ocimum Sanctum. Eng. The purple Stalked Basil సం॥ కృష్ణతులసి, విష్ణువల్లభ. హిం॥ కాలాతులసి. దీని ఆకులు కాడలు నలుపుగానుండును; కొద్దిగ చేదు కారపురుచులు గలిగియుండును; కాక జేయును; శ్లేష్మమును, కఫమును, వాతమును హరించును; జఠరదీప్తి నిచ్చును; రసదోషమును పోగొట్టును; దీని ఆకురసము దగ్గును, వగర్పును, గొంతుకలో ధ్వనిగల దగ్గు (Bronchitis) ను హరించును; పొట్టలోని వాతమును వెడలించును; ఆప్యాయత నిచ్చును; జ్వరమును కట్టును; పైత్యమును విరేచనము గుండ వెడలించును; విరేచనము జేయును; పడిసెభారమును అణచును; ఆకురసములో అల్లపురసము లేక శొంఠిరసము గలిపియిచ్చిన బిడ్డల కడుపునొప్పి నయమగును; ఆరసములో తేనె గలిపియిచ్చిన బిడ్డలకు గొంతుకలో ధ్వని, వగర్పుగల దగ్గు నిమ్మళించును. దీనిఆకుల తేలికకషాయము బిడ్డల పొట్టకు బలము జేయును; కడుపులోని రోగముల నణచును; పొట్టలోని వాతము హరించును; విరేచనము జేయును; కార్జములోని రోగముల హరించును; ఆకును నిమ్మకాయ రసముతో నూరి పూసిన తామర మొదలగు చర్మరోగముల హరించును; ఆకు నూరి కట్టిన వ్రణములలోని క్రిములు పడిపోవును. దీని పువ్వు వెన్నులు శొంఠినూరి అందులో తేనె నీరుల్లిపాయల రసముగలిపి యిచ్చిన దగ్గులుహరించును;

ఆకులు, పువ్వువెన్నులు, సన్నపాటివేళ్ళు నూరియిచ్చిన పాము విషము విరుగును. ఆకులచూర్ణము పీల్చిన ముక్కులోనిపుండు, పీనస మానును. దీని వేరుకషాయము వరుసజ్వరము, మన్యపుజ్వరము, ఇతర జ్వరములు హరించును; చెమట బుట్టించును, విత్తులు జిగురు గలిగియుండును; మృదువు పరచును; మూత్రరోగముల నణచును. రసముయొక్క మోతాదు 2 మొదలు 4 తులముల యెత్తువరకు. కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 8 తులముల యెత్తుచొప్పున దినమునకు రెండుపూటలనియ్యనగును. కృష్ణతులసి దొరుకని యెడల లక్ష్మితులసి వాడతగియుండును.

అడవిగగ్గర—అడవితులసి :— Ocimum Ballatum—wild variety of. సం॥ కపిత్థార్జకః, సుముఖ, గరఘ్నక. దీని వేరు, ఆకురసము, మిక్కిలి వేడిజేయును. తాపము బుట్టించును. కఫము, వాతము, విషము, శ్వాసకాస, దుర్గంధము, రక్తపైత్యము, పార్శ్వశూల, ఉబ్బు పీనిని పోగొట్టును; నిద్ర దెచ్చును; బుద్ధివికాసత గలుగజేయును. గగ్గర, నల్లగగ్గరల కున్న ఇవేగుణములు. ఈ మూడు తులసి జాతిలోచేరినవి.

లక్ష్మితులసి :—Ocimum Vilosum (Sacred basil) సం॥ శ్వేతతులసి, సితార్జక. హిం॥ సాదాతులసి. అనగా లక్ష్మితులసి. దీని ఆకురసము, లేక కషాయము లేక వేరు

కషాయము కొంచెము చేదుగా, కారముగా నుండును; ఉష్ణము జేయును; జ్వరమును, కఫవాతములను, శ్లేష్మము, దగ్గు, క్రిమిరోగమును గొట్టును; రుచి బుట్టించును; జఠర దీప్తినిచ్చును; రసమును, రసదోషమును విరుచును. రసము యొక్క మోతాదు పూటకు 2 మొదలు 4 తులముల యెత్తు చొప్పునను, కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 8 తులముల యెత్తుచొప్పునను, దినమునకు రెండుపూటల నియ్య నగును. మరియు దీనికిని కృష్ణతులసి గుణములు గలిగియుం డునుగాని కృష్ణతులసి ఎక్కువబలముగ పనిజేయును.

భూతులసి:—A species of Ocimum Sanctum. దీని ఆకుపసరు లేక సమూలపుకషాయము కొద్దిగ పైత్యము కాకజేయును; కారముగనుండును; కఫమును, క్రిమిదోష మును హరించును; రుచిబుట్టించును; అగ్నిదీప్తినిచ్చును. పసరు మోతాదు 2, 3 తులముల యెత్తు; కషాయపు మోతాదు పూటకు 3 మొదలు 8 తులములయెత్తువరకు. ఈ చెట్టును ఇంటిలో వ్రేలాడగట్టిన దోమలుండవు. దీని విత్తనములు కంటిలో నలుసుపడినప్పుడు వేసిన ఆనలుసు ఊడి పోవును.

మరువము, మరువక తులసి:—Ocimum Caryophyllatum. Eng. sweet marjoram. సం॥ మరువక, గంధపత్ర,

ఖరపత్ర. హిం॥ మరువా. దీని సమూలపు రసము లేక కషా యము లేక చూర్ణము సువాసనగలిగి వెగటుగ, చేదుగ, నుండును; వేడిజేయును; పైత్యము, శ్లేష్మము, విషము, మేహము, పార్శ్వరోగము, నసుకులు, క్షయరోగము వీనిని బోగొట్టును; పైత్యభ్రమ, దాహము, తాపము వీని నణచును; వాతము, విరేచనబద్ధము చేయును. రసముయొక్క మోతాదు పూటకు 3, 4 తులములయెత్తు. కషాయపు మోతాదు 3 మొదలు 6 తులముల యెత్తువరకు, చూర్ణపుమోతాదు 4 మొదలు 10 చిన్నములయెత్తువరకు.

రుద్రజడతులసి:—Ocimum Basilicum & Amaranthus Oleraceus (sweet Basil). సం॥ రుద్రజట, జటావల్లీ, సుగంధా. దీనిని తురకములో సబ్జాచెట్టనియందురు. దీని వేరు వీర్యస్తంభన జేయును. దీనివిత్తనములు నీళ్ళలోనాన వేసిన గుజ్జుగా, జిగురుగా నుండును; దానిలో శర్కర గలిపి పుచ్చుకొనిన మేహశాంతి, పైత్యశాంతి, వీర్యవృద్ధి జేయును. వీనియొక్క తేలిక కషాయము సెగరోగము, మూత్రకృచ్ఛ్రము, నీరుచురుకు వీనిని పోగొట్టును. మోతాదు పూటకు 8 తుల ములయెత్తుచొప్పున రెండుపూటలు నియ్యనగును. దీనివేరు, ఆకుపసరు కర్ణరోగములను, తలనొప్పిని, తేలువిషమును, నివా రించును; స్త్రీలకు గర్భము నిలుపును.

తులసిపురాణము.

తులసిచెట్టు పుట్టుక క్రమము పద్మపురాణమున నారద మహాముని పృథుచక్రవర్తితో నిట్లుచెప్పియున్నవాఁడు.

ఇంద్రుఁడొకనాఁడు పరమశివుని దర్శింపఁ గైలాసమునకుఁ బోయెను. కాని యక్కడ నాతనికి శివుఁడు కనుఁబడలేదు. వికారస్వరూపుఁ డొక్క మనుష్యుఁడు మాత్రముండె. ఇంద్రుఁడు వానింగని ‘ఓరీ! శివుఁడెక్కడ?’ అని యడుగఁగా, వాఁడాతనికి బదులుచెప్పక యూరకుండె. అందువలన నింద్రునకుఁ గోపమురాఁగా, నాతఁడు తన వజ్రాయుధముఁగొని వానిపయిఁ బ్రయోగించె. అట్లుప్రయోగింపఁగా, నామనుష్యుఁడదృశ్యుఁడయ్యె. వాఁడుండినచోట శంభుఁడు నిలఁబడి మిగులఁ గోపమున నింద్రుని మూఁడవకంటఁ జూడఁబోయె. ఆవేల్పు తనమూఁడవకన్ను తెఱచిన నింద్రుఁడందలి చిచ్చువలనఁ గాలిపోవును. అందువలన నాతనిరూపు మాసిపోవును. ఇటువంటి చేటు ఇంద్రునకుఁ గలుగకుండుటకై, సురల గురువగు బృహస్పతి శివుని పాదములపయిఁబడి, యింద్రునిఁ బ్రోవుమని వేఁడె. అట్లువేఁడగా నాముక్కంటి కరుణఁ జూపఁగోరి, తనమూఁడవకంటినుండి వెలువడిన యగ్ని, తిరుగఁ దననేత్రము చేరఁజాలనందున నా నిప్పుతునక సముద్రమున గంగానది సంగమ

మగుతావునఁ బడవైచెను. శివుని మూఁడవకంటి చిచ్చు సముద్రముతోఁ జేరుటవలన నొకానొక బాలుఁడు పుట్టెను. అట్లు పుట్టినబాలునకు బ్రహ్మదేవుఁడు జలంధరుఁడని పేరుపెట్టి యిట్లు వానిని దీవించె. ‘ఓ జలంధరుఁడా! ప్రపంచమునందు మానవులుగాని దేవతలుగాని నిన్నుఁ జంపలేరు. కాని శివునివలన నీకుఁ జావుకలుగును. ఇదినీకు నా వరము.’ అనఁగా వాఁడుబ్బి క్రమక్రమముగ బలవంతుఁడై పుడమినిఁగలరాజుల నెల్ల జయించి కాలనేమి యనురాక్షసుని కుమారి బృందయను పూఁబోఁడిని పెండ్లియాడి భూమిఁబాలింపసాగె. అట్లారక్షసుఁడు భూమిఁ బాలించుచుండఁగా, వాని ధారతనమునకు ముందున్న దేవతలకు భయపడి పాతాళలోకమున డాఁగిన రాక్షసు లెల్లరు బయలువెడలి జలంధరు శరణుజొచ్చి దేవతలతోఁ, యుద్ధముచేయఁ బురికొలిపిరి. అట్లు పురికొలుపఁగా, వాఁడు తనదూతయైనరాహువుం జీరి దేవతలు పాలసముద్రముఁ జిలికి సంపాదించిన చింతామణి మున్నగు రత్నములు తనకిచ్చి పంపమనిచెప్ప నింద్రుపాలికి వానింబంపె. అట్లు పంపఁగా వాఁడింద్రుకడకుఁ జని తన స్వామియాజ్ఞ నావేల్పుఱేనికి విన్నవించుకొనెను. దాని కాయింద్రుఁడు వానితో నిట్లు చెప్పిపంపె. ‘సముద్రుఁడు తనకడుపులో రాక్షసుల నెడతెగక దాఁచి వారిఁ గాపాడుచుండును. అట్లాతఁడు చేయుట ధర్మముకాదు. అందువలన వానిగర్భమున నుండుమణుల

నెల్ల మేము గైకొంటిమి. మేము మీస్వామికి వాని నియ్యఁజాలము పో, పొమ్ము. అనవిని వాఁడుచని యింద్రుఁడు చెప్పిపంపిన వార్తను తనస్వామికి విన్నవించె.

అంతట రాక్షసులకును దేవతలకును పెద్ద యుద్ధము జరిగె. అందు వేల్పు లనేకులు చచ్చిరి. అట్లు చచ్చిన దేవతలను బృహస్పతి ద్రోణాద్రిచరియలలోఁ బెరుఁగు సంజీవినివలన వారినెల్ల బ్రతికించె. అట్లు దేవతలు బ్రతికిరాగా జలంధరుఁడు బహుకోపమున నాద్రోణపర్వతమును బెఱికి సముద్రమునఁ బడవైచి వేల్పులఁ జక్కఁగఁ జావమోదె. వారంత వానివలని దెబ్బలకుఁ దాళఁజాలక మేరువు పర్వతగుహలలో డాఁగిరి. ఆవలఁ గొంతకాలమునకు దేవతలు జలంధరువలనఁ దమకుఁ గలిగినకీడు తొలఁగింపమని విష్ణుదేవుఁ బ్రార్థించిరి. అట్లు ప్రార్థింపఁగా, విష్ణుఁడు జలంధరుతో యుద్ధముఁజేసె. కాని బ్రహ్మవరమువలన జయము జలంధరునకే కలిగె. విష్ణు వారక్కసు నుపాయమువలనఁ జంపనెంచి వాని ధైర్యమునకుఁ దాను మెచ్చుకొని, వానికి వలసిన వరము లొసంగెను. జలంధురుఁడు వెన్నుఁ డిచ్చిన వరముల బొంది, తనయింట సిరిచేడియంగూడి వసింపుమని నారాయణుఁ బ్రార్థించె. ఆస్వామి యాతని కోర్కెఁజొప్పున లక్ష్మీద్వితీయుఁడై వాని గృహమునఁ గాఁపుర ముండఁ బూనె. దానివలన జలంధరుఁడు ముల్లోకములఁ దన కెదురులేక భూమి

నేలెను. ఆతని దొరతనమున నెలనెలకు మూఁడువానలు కురియుచుండెను; ఏఁటేఁటను ముక్కారు పండుచుండె; జనులకు దరిద్ర మెటువంటిదో తెలియదు; దేవతలుతప్ప తక్కిన జనులెల్లరు మహాసౌఖ్యము ననుభవించిరి. అట్లు వాఁడు తన ప్రజల కెల్లవిధముల సౌఖ్యముఁ గావింపుచు, బుడమి నేలుచుండఁగా, నొకనాఁడు నారదమహాముని వానిపాలి కరుదెంచి యిట్లనియె. 'ఓ జలంధరుఁడా! నే నిప్పుడే కైలాసమునుండి వచ్చుచున్నాను; అక్కడఁ బరమశివుఁడు మిక్కిలి యందగత్తె యగు తనభార్య పార్వతితోఁ గాఁపురము చేయుచున్నాఁడు. అక్కడ నాదేవునకుఁ గల్పతరువులు కామధేనువులు కావలసినకోర్కెలఁ గురియుచున్నవి. దానివలన నాస్వామికిని నాతనియండ నుండువారికిని నే కొఱంతలు లేవు; సమస్తవాంఛ లిచ్చుచింతామణి కలదు. ముల్లోకములలో నట్టిసంపద మఱెవ్వరికైనఁ గలదాయని నేను విచారించుచు వచ్చుచున్నాఁడను. అట్టి కలిమిగల మగవాఁడెవ్వఁడును నాకగుపడలేదు' అని నారదుఁడు శివునియెడ వానికి విరోధము కలిగించె. వెంటనే జలంధరుఁడు రాహువుఁ జీరి పార్వతిఁ దనకప్పగించి పెట్టవలయు ననియు, గల్పతరువుఁ గామధేనువుఁ జింతామణియుఁ దనకుఁ బంపవలయుననియు, శివునికిఁ జెప్పి రమ్మని వానింబంపె. అట్లు పంపఁగా వాఁడు కడువడిఁ గైలాసమునకుఁ బోయి తనస్వామి చెపి పుత్తెంచిన సందేశముఁ

జెప్పె. ఆమాటలవలన శివునకుఁ గోపమువచ్చె. దానివలన నావేల్పు రాహువుఁ జంపఁ జూచె; కాని వాఁడు జలంధరుఁడు పంపఁగా వచ్చినదూతయని తలఁచి వానిని చంపక విడిచి జలంధరుఁడు కోరిన వస్తువులఁగాని పార్వతిఁగాని ఇయ్యఁజాలనని చెప్పి వానిఁబంపె. అట్లుపోయి వాఁడు శివునివార్త వానితోఁ జెప్పె. దానికారాక్షసుఁడు మండిపడి శివునితోఁ గయ్యమాడ గైలాసమునకుఁ బోయి, యాదేవదేవునితోఁ జాలకాలము పోరుసలిపె.

బ్రహ్మవరమువలన జలంధరునకుఁ బరమశివునివలనఁ జావుకలదు. కాని యాతని భార్య బృంద పాతివ్రత్యమహిమమువలన నాతనికిఁ జావుకలుగ దయ్యె. జలంధరునింటఁ గాఁపురముండు విష్ణువునకు ఈకీలు దెలియును. దానివలన నాయమ పాతివ్రత్యము జెఱుప నారాయణుఁడు నిశ్చయించుకొనెను. జలంధరుఁ డింట లేనివేళ నొకనాఁ డాయింతి భర్తృవియోగము సహింపఁజాలక తనయుద్యానములు దాఁటి వానికావల నుండు బయలునఁ దిరుగుచుండెను. అప్పుడిద్దఱు రాక్షసులామెను చెఱఁబట్టఁబూని తఱుమసాగిరి. ఆమె తన మానముఁ గాపాడుమని తాను పరుగిడి వచ్చెడి త్రోవలోఁ దపము చేయుఋషిని వేఁడఁగా, నాముని తనతపోబలమువలన నారక్కసులిద్దఱును భస్మము చేసి, యాకాంతఁ గాపాడె. అంత నాయిల్లాలు తనభర్త యుదంతము చెప్పుమని యాఋ

షిని వేఁడుచుండఁగా రెండుకోఁతులు జలంధరుని తలయుఁ గాలుసేతుల వేఱువేఱఁ గొనివచ్చి యాసాధ్విమ్రోలఁ బడవైచె. బృంద తనమగఁ డీల్గె నని తలఁచి, వానిని బ్రతికింప వెరవు కలదా యని యాఋషిని ప్రార్థింపఁగా నాఋషి కొంతవడిఁ జింతించి వానిం బ్రతికించె. అట్లు బ్రతికివచ్చిన జలంధరు నావనిత కౌఁగలించుకొని వానితోఁ గాఁపురము చేయఁ దొడఁగె. అయిన నాతఁడు తనభర్త కాఁ డనియుఁ దమ్ము వంచింప విష్ణువు తనమగని రూపముఁ దాల్చినాఁ డనియు నానాతి తెలిసికొని తన్ను భయపఱచిన రాక్షసులిద్దఱును వేఱొకజన్మమున వేఱొకయవతారమున భార్యను దొంగిలించుకొని పోయెదరు; తనమగని జంపితెచ్చిన కోఁతులు నీకుఁ దోడ్పడెదరు.' అని విష్ణువుని శపించి, తా నగ్నిప్రవేశముఁ జేసి ప్రాణములు విడిచె. ఆ వెనుక జలంధరుఁడు తన్ను రక్షించుచుండిన భార్య చనినవెనుక కోరలు పెఱికిన పాముకైవడి శివుని వలన హతుఁడయ్యె. వానిచావువలన దేవతలకు సంతోషము కలిగె. వారా దేవదేవుని పలుతెఱఁగులఁ గొనియాడిరి. రాక్షసులు ఱెక్కలు తెగినపులుగుల చొప్పున దేవతలకు భయపడి పాతాళమున డాఁగిరి. అయినను విష్ణువు బృందయంతఃపురమునకు రాక, యాసాధ్వి చచ్చిన బూడిదలోఁబడి పొర్లాడుచుండె. అంతఁ బార్వతి బృందయెడ విష్ణువునకుఁ గలవలపుఁ గృశింపఁజేయ మూఁడువిత్తనము లాబూడిదలో నాటె. అట్లు

నాటిన యామూఁడు విత్తనములనుండి తులసి, ఆవలి, మాలతి, అను మూఁడు చెట్లు మొలచినవి. ఇవి పెరుగుటవలన బృందయెడఁ గల యనురాగము విష్ణువునకుఁ దగ్గుచువచ్చె. కొన్ని దినముల కాయనురాగము తులసి చెట్టునందుఁ బ్రబలె. విష్ణువు తులసినే బృందఁగఁ దలఁచె. అయినను విష్ణువు రామావతారమెత్తినపుడుబృందశాపమువలన, రామునిభార్యను సీతనురావణకుంభకర్ణులు దొంగిలించుకొని పోయిరి. ఈయిద్దతే బృందను భయపఱచిన రాక్షసులు. సీతఁ దోడ్కొనిరాను రెండు కోఁతులు సుగ్రీవాంజనేయులై రామునకుఁ దోడ్పడిరి. జలంధరుతలయుఁ బాదములుఁ జేతులు దెచ్చినవి యీరెండు కోఁతులే. అయినఁ గృష్ణావతారమున, దులసి రాధగాఁ బుట్టి, శ్రీ కృష్ణుని వివాహమాడి. యాతనివలన సకల సుఖములనుభవించె.

ఇదియు పద్మపురాణమునందలి తులసికథ.

తులసి పటలములు.

శ్రీకరముగ విష్ణుపూజ†చేసి వసిష్ఠులకు మ్రొక్కి ।
యేకదంత తులసి మహిమ†యేర్పరించెదా,
అనువుగాను శౌనకాది† మునులగూర్చి సూతు లెలమి,
ఘనతమీరగా పురాణ†కథలు చెప్పెనూ,
హరిహరా! తులసిమహిమ † అన్నవిన్న సకలకార్య,
సిద్ధులగును ఘోరమైన † క్లేశముడుగునూ,
పుత్రపౌత్ర లాభవృద్ధి† పొసఁగియుండు సర్వదాను,
గోత్రవృద్ధి కల్గి చాల † గొప్పఁగాంతురు,
తొల్లి దశరథుం డనేటి † దొడ్డరాజు ఉద్భవించి,
యెల్లజనులు మెచ్చ రాజ్య†మేలుచుండెనూ,
చనఁగకాల మిట్టులత†డు† సంపదల్ గల్గియున్న,
గతులు లేవటంచు దలచె† సుతులులేకనూ,
అంతలో వసిష్ఠముని† అచటికే తెంచిరాఁగ,
చింతదీర తనవిధము† చెప్పుకొనఁగనూ,
వృద్ధులయితె యిహామరేమి† వెరపులేదు మీకు కార్య,
సిద్ధియగును తులసిపూజ† చేసికొమ్మనె,
అన్నమొదలు రాజు భూమి†దున్ని లెస్స పదునుచేసి,
వన్నెమీర మంచి తులసి†వనము వేసెనూ,

పాలు నెయ్యి మంచిచెరుకు† పానకంబు తేనె నారి,
కేళి జలముచేత కొ†న్నాళ్లు పెంచెనూ,
సాధనమున షోడశోప †చారపూజ దంపతూలు,
పాడితోడ పూజ యే†డాది చేసిరీ,
అంత ముసలితనముపోయి† వింతవయసురాఁగ రాజు,
కాంతఁ గూడి మంచిసుతులఁ† గాంచెవేడ్కతో,
భరతుఁ డతని తండ్రిపేరు† భావమూన రాజ్యమేల,
భరతవర్ష మతనిపేర† ప్రబల మాయెనూ,
సరసమూగ సీతనార్య† జాతసన్నిధాన మనఁగ,
పరమశోభనం బిదే† ప్రథమపటలమూ ॥

2—వ పటలము.

విప్రవర్యులార వినుడి† వింతవింత కథలు గలవు,
అప్రమేయచిత్తు లగుచు† ఆలకించుడీ,
తొల్లివచ్చి యీపురాన† దొడ్డరాజుద్భవించి,
తెలివితో నతం డయోధ్య† దేశమేలెనూ,
రాజరాజు చెలువమైన† రాష్ట్రములు జయించినాడు,
పూజ్యుఁడే యైనలేదు† పుత్రలాభమూ,
యేల శంకరుండ వినుము† వైరిభోగ మింతయేల,

చాల పుత్రహీన మైన† సంపదేటికీ,
భూము లేల? రాజ్యమేల?† భోగవైభవంబులేల,
ఏమి గలిగియేమి పుత్ర† హీనసంపదా,
చాల మేలిమైన రాజ్య†మేల వల్లనయ్య యనఁగ,
మూలమెరిగి యగ్రభార్య† ముచ్చటాడెనూ,
చింతయేల? మనకు విష్ణు†సేవకులకు సాధ్యుఁడైన,
యంతకూను మనకు శ్రియ†నంతు లుండగా,
హరిదయాసముద్రుఁ డీశుఁ† డతనిపూజ లెస్సచేసి
వెరవుగాను మంచివరము† వేడుకొందమూ
అనిన రాజు సతులుతాను† ఆదివిష్ణుఁబూజసేయఁ,
గలిగె సకలభాగ్యములు ప్ర†కాశమొప్పఁగా,
ఆవహించి యింట బృం†దావనమ్ము వేసి కోని,
భూవరుండు మించి తులసి†పూజ చేసెనూ ॥
సరవి నతని భార్యకౌ†సల్య దినాదినము ముగ్గు
తెలివిమీర పెట్టి పూజ† చేయుచుండెనూ,
మనుజవరుఁడు చేయుపూజ† మహిమ కలను మెచ్చి వచ్చి,
అనువుగాను తులసి ప్ర†త్యక్ష మాయెనూ,
మొలక నవుల సిరుల మోము† తళుకుబెళుకుచూపు లమృత,
మొలుకఁ బారుచున్న మంచి† చిలుకపలుకులూ,
సన్నకోలనడుము బాల† పిన్నవయసు జడలు గల్గి,
తిన్ననైన చెలువమైన† వన్నె కన్నులూ,

మణులవిల్లువంటి బొమలు† మణులదేరు దంతకాంతి,
కురుచలైన పదయుగములు† గొప్పకుచములు,
కలిగి రత్నభూషణములు† ఘనముగా ధరించి వచ్చి,
నిలచియున్న మోహనాంగి† నెలత చూచెనూ,
తెలిసి రాజు తులసిమూర్తి† దేవి యుద్భవించె ననుచు,
కోరి వందనములు ము†మ్మారు చేసెనూ,
యేమివరము కోరినాను † యిత్తువేడుమన్న రాజు,
ఆమె మించుప్రేమ సుతుల†నడిగె వేడ్కగా,
నిష్ఠతోను నీవు తులసి† కాష్ఠములకు పుత్రికా,
మెప్పిసేయఁ దానగల్గు† నిష్ట శుభములూ,
ప్రోదితోను నీవుచేయు† పూజలన్ని మెప్పవచ్చు,
ఆదివిష్ణు మీకు తనయు†లవతరింతురూ,
అనుచు చెప్పిపోవఁ దులసి† అపుడు తులసికాష్ఠములకు,
తుష్టితోడ పుత్రికా†మెప్పి చేసెనూ,
అందు పాయసము జనింప† అలరె యారాజుసతులు,
అందముగ తాము తా † మారగించిరీ,
అందుగర్భ మవతరించె† ఆపదుద్ధార మనఁగ,
వింతసుతుల గాంచి రపుడు† వెలదులందఱు,
ఒనరఁగాను చైత్రశుద్ధ†నవమిఁ బట్టపగటివేళ,
పరమభక్తు లైనసుతులు †బఱగినా రయా!,
పరఁగరామలక్ష్మణులు† భరతశత్రుఘ్ను లనఁగ,

గరిమ నలుగు రవతరించి† ఘనత కెక్కిరీ,
సరసముగ సీతనార్య† జాతసన్నిధాన మనఁగ,
దివ్య సారమైనదీ ద్వి†తీయ పటలమూ,

3-వ పటలము.

ఓయి విప్రులార మీరు† ఒక్కకథ వినుండు లెస్స,
పాయు సకలవిధము లైన† పాతకంబులూ,
తొల్లిపుండరీకుడఁనఁగ†దోస కారి లుబ్ధకుండు,
కల్లరీఁడు గర్వపోతు† కానిమానిసి,
కుటిలవర్తనుండు మనుజ† పటలములను నడలఁజంపి,
మాంస మారగించునతడు† మనిన కాలమూ,
నరులఁజంపె పంచిభూ†సురులఁజంపె నేకరీతి,
పొంచిచంపి మాంసమా†రగించె నెపుడునూ,
మరొకనాఁడు భార్యఁ జంపి† మాంస మారగింపుచుండె,
ఒండునాడు తల్లితండ్రి† నుగ్గుచేసెనూ,
ప్రాణు లెవరు దొరకకున్న† భక్షణమున కాత్మసుతుల,
డాయ పట్టి చంపి భోం†చేయదలచెనూ,
ఈవిధమున భోజనములు† జీవహింస లన్ని చేసి,
త్రోవలో మృగేంద్రుచేతఁ †ద్రోపువడియెనూ,

మరణసమయమం దదేమి †మహిమొ తెలియరాదుగాని,
గరిమ నతనిమీద తులసి†గాలి పారెనూ,
అపుడె మరణసమయమాయె†నపుడె యమునిభటులువచ్చి
కపటచిత్తు వాని విఱిచి† కట్టికొట్టుచూ,
వేగఁ దోడ్కొనుచు పోగ† విష్ణుదూత లడ్డగించి,
బటువుగాను కాలభటులఁ† బారద్రోలిరీ,
కాలుభటులు యముని కాప్ర†కారమంతఁ జెప్పఁగాను,
చాలఁ గోపించుకొని వి†చారమొందెనూ,
దోసకారి యెరుక వానిఁ† జూచి తేను పాతకంబు,
వాసుదేవుభక్తి నెట్లు †వఱలినాఁడయా?
తెలిసికోవలెను మనకు† తెలివిపోయె ననుచు లేచి,
బలిమితోను వేగిరంబ †పయన మాయెనూ,
పౌరజనులుగొల్వఁగా ప†రేతరాటు మంచి కారు,
పోతునెక్కి వేగ విష్ణు†పురముకేగెనూ,
అనువుగాను రత్నసిం†హాసనస్థుఁ డైన శౌరిఁ,
గని నమస్కరించి లెస్స† వినుతిఁ జేసెనూ,
తొలిని దండకార్యములకు† నిలిపినావు నన్ను తిరుగ,
బలిమి జేసినావిదేటి† పారుపత్యమూ,
త్రక్కలించవలసె వానిఁ †జెక్కిచెక్కి వేయవలసె,
డొక్కడొక్క సందువిరుగఁ† ద్రొక్కవలసెనూ,
పొట్టచించవలసె వానిఁ† గట్టివేసి కొట్టవలసె,

పట్టి మంటలందు బిట్టు†నెట్టవలసెనూ,
విఱుఁగగొట్టి వేగవాని† వేడిపెనములందు గాల్చి,
కొయ్యవలసెఁ గొండచరులఁ† దొయ్యవలెసెనూ,
విఱివిగాను రౌరవాది† నరకములకు ప్రాప్తుఁడైన,
యెఱుకవానిఁదెచ్చినా వి†దేమిపాపమూ ?
అనగనవ్వి దేవదేవు† డంతనిశ్చయంబుచేసి,
వెరవుగాను నీవుసేయు† పనుల కర్తుఁడో ;
కనఁగనన్ని పాతకములు† మునుపు చేసినాఁడు తొల్లి,
గరిమ నతనిమీఁదఁ దులసి†గాలి పారెనూ,
దానఁబాతకమ్ము లన్ని† దగ్ధమగుచుఁ దలఁగిపోయె,
మానహీనుఁడయ్యు వచ్చి† మమ్ముఁ జేరెనూ,
తులసియింట నునుచువారు† తులసివేదు లలుకువారు,
తులసికోట భక్తిగలిగి† నిలుపువారలూ,
తులసిముగ్గుఁ బెట్టువారు† తులసి నర్చించువారు,
తొలఁగి పాపములను వీడి† వెలయుచుందురూ,
తులసి తులసి యన్నవారిఁ† దులసిచుట్టుఁ బొలయువారి,
తులసియున్న వారిదిక్కు† తొంగిచూడకూ,
అనుచు విష్ణు చెప్పగా మ†హా ప్రసాదమనుచు లేచి,
తమపురంబు జేరవచ్చి† తనిసియుండిరీ,
పుండరీకు కథను నిట్లు† బుధులు వెలయఁ జెప్పినారు,
దండి కీర్తనంబు సేయు† ధర్మమబ్బునూ,

సరసమాగ సీతనార్య† జాతసన్ని ధానమనఁగ,
దివ్య సారమైనదీ తృ†తీయపటలమా.

4—వ పటలము,

శ్రీనివాసమూర్తిసేవ† చేసి వేగ సన్నుతించి,
మానితముగ తులసిదళము† మహిమచెప్పెదా,
తులసిదళముమహిమ లన్ని† తెలియనెవరి కెవరివశము,
తులసిదళము సకలలోక†ములఁ బవిత్రమా,
తులసిదళము సకలశుభము†దొరయఁజేయు స్త్రీలకెల్ల
పఱఁగ నొప్పుచుండగాను† ప్రస్తుతించెదా,
తులసిదళముమహిమఁదెలియఁ†గలదుమంచికథయొకంటు,
పదిలముగను వినగవలెను† పరగఁజెప్పెదా,
ఘనత మీఱఁగాను ద్వార†కాపురంబులోన కృష్ణుఁ,
డెనసివేడ్కతోను రాజ్య†మేలుచుండెనూ,
యింద్రపదవికన్న భోగ†మెక్కువై చెలంగుచుండె,
వేదవేద్యుడందు వెలయ†వేడ్క మీఱఁగా.
నారదుండు వచ్చి లోక†నాథు నిట్లు సన్నుతించి,
ద్వారకాపురాంతిపురిని† తరుణిసత్యతో,
అందుమోద మొందు పూజ†లన్ని నీవుచేసినావు,

చెన్నుమీర మీకుభర్త†వెన్నుఁడంచునూ,
భామచేత పూజలొంది† భాగ్యవతివి నీవుసుదతి,
నీమనోహరుని విభవ†మేమి చెప్పదూ?
అనినమాట వినుచుసత్య† యధికమైన గర్వమూని,
దనదు గొప్పఁ దలచుకొనుచు† తన్వియప్పుడు,
యింతకెక్కువైన దాన† మేమిచేతునన్న భామ,
వంకచూచినీవుభాగ్య†వవితి పొమ్మనక,
కోరి భర్త దానమిత్తు† కొమ్ముటేన్గు దానమిత్తు,
దారిచూపు మనుచు తిరుగఁ† దరుణి యడిగెనూ,
విభుని తెలిసి తోడితెచ్చి† వేడ్క భూసురుల కిచ్చి,
తగినధనము లిడగవలెను† దక్షిణార్థమూ,
మగుడ మగనియెత్తుధనము† మగుడిభూసురులకిచ్చి,
మగుడమొగుని కొనఁగవలెను† మానినీమణీ,
అనఁగ ధనము కొదవలేదు† అట్టె భర్త దానమిత్తు,
ధనము మీరినట్టి ధనము†తప్ప కిత్తునూ,
అనుచు నపుడు సత్యభామ† ధనికురాలుగనుక తాను,
మనసులోనె పొంగి యతని† కొనర బల్కెనూ,
నామనోహరుని లోక†నాయకుని దానమంద,
నోమునీంద్ర నీవుతప్ప†నోప రెవ్వరూ,
విని తథాస్తు తెమ్మటన్న† విభుని తెలిపి తోడితేగ,
వినయమూన సత్యభామ† విభుని జేరెనూ,

స్వామి నీవు భర్తయగుట† సఖుల కోర్కెల్లదీరె,
మనవి వకటి గలదటంచు† మగువ బల్కఁగా,
ఇంతినీగృహంబులోను† వింతెగాని, చింతలేదు,
మనవియెట్లు నేడువచ్చె† ననుచు నవ్వెనూ,
స్వామి నారదుండు వచ్చి† చక్కనీవ్రతము చెప్పె,
విభుని దానమీయఁగా† విశేషముందనీ,
భామనన్ను దానమీయ† పట్టినావె వ్రతమునట్లే,
నీమ మెప్ప జేయుమనుచు† తామసించకా,
అనుచు హర్షమూని విభుడు† ఆదరించి వెంటరాగ,
యెనసి వింతగాను మౌని †యెదుట నిలిపెనూ,
పొంకమైన భూషణము ల†లంకరించి యతనిమేన,
పంతమలర సతులు వినఁగ† బఱిగి యుంగనా,
దానమిచ్చె సత్యభామ† తానుభర్త ధరనుమెరయ,
పూనిమోదమంది మౌని† పుంగవుండటూ,
వీణ దండకోల మొదలు† వేడ్క నతనిచేతి కిచ్చి,
గానవిద్య చేసి శౌరిఁ† గదలి రమ్మనె,
వీణ దండ కోలమొదలు† వేడ్కనతఁడుచేతఁబూని,
దానవారి వెంటరాగ† తరలె నప్పుడూ,
వీథినిల్వబెట్టుకోని† విలువరించి కొంతసేపు,
సోదిచేసి జనులకెల్ల †చూపుకొనుచునూ,
పూనియితనియెత్తుధనము †పోసగనిచ్చువారికితని,

పొదముగాను అమ్ముకోని† పోదుననఁగనూ,
వేగసత్యభామవచ్చి† వెఱ్ఱితపసి నీ విదేమి,
ఆగడించితెచ్చినావు† ఆత్మనాథునీ,
పూని యితనియెత్తుధనము† నేనుయిత్తు తెమ్మటన్న,
కాని తెచ్చియిమ్మనంగఁ† గలికి గ్రక్కునా
లెక్కలేని మాడలన్ని †వక్కవంక రాసిఁబోసి,
ఒక్కవంక కంసవైరి †నునిచె ముదమునా,
లెక్కలేక పోయె త్రాసు †నొక్కవంగ దింతయేని,
అక్కజం బపారధనము† స్రుక్కిపోయెనూ,
ఎత్తుకెత్తు కోట్లుదెచ్చె †బెత్తెడైన తూగదాయె,
గడియకొంచెమైనఁగాని† బెడియదాయెను,
తనకు సత్రాజిత్తు†దాచ యిచ్చినట్టి మూల,
ధనము దెచ్చిపోసినాను † తప్పదాయెనూ,
హితులు మంత్రులూ పురో†హితులు సతులుపతులుగూడి,
హితవుమీరగాను కనక †మిచ్చినారయ్యా,
వేగ జాంబవత్యాది† వెలదులందఱూను గూడి,
కలిగినట్టి ధనములన్ని† కలయ బోసిరి,
అంత సకలమైనజనులు† చింతచేయగాను బుద్ధి,
మంతుడైన యుద్ధవుండు† సంతసంబునా,
కలదు యింక రుక్మిణమ్మ† ఘనధనంబు కనకరాశి,
కలదుయింక మనకు ఆశ†కలదటం చునూ,

అనుచునుద్ధవుండు పలుక † వినుచునపుడు సత్యభామ,
మొగము ముడిచి కోపమూని † మగువపలికెనూ,
యింతులార చూచినారె † వింతకాల మెన్నడైన,
కనకమునకు రుక్మిణమ్మ † కడకుబోతినా?
విభుడుతనకు లోలుడనుచు † వేడ్కగర్వమందివుంటి,
సాటిదాని కడకునెట్లు † సాగిపోదునూ?
సారమింతలే కున్న † చావనైన చత్తుగాని,
సాటిదానికడకు నెట్లు † సాగిపోదునూ,
అనఁగ వినుచు నతివలంత † అమ్మ ఇట్లుచెప్పఁదగునె?
సవతియైననేమి గుణము † చాలఁ గలదది,
నీకంటె పెద్దదేను † నిజము రుక్మిణమ్మ నమ్మ,
చాలుఁగాని లజ్జయేల † సాగిపొమ్మనా,
గద్దెమీఁద కూర్చుండి † కనులబాష్పమూలు రాల
కాలవశము వచ్చెననుచుఁ † కాంతగ్రక్కనా,
గ్రక్కయిట్లు సత్యభామ † సుందరీజనంబుతోడ,
ముందుచేరి రుక్మిణీకి † మ్రొక్కినిలిచెనూ,
పౌరజనులు సకలమైన † బంధుజనులు భోజకాంత,
ప్రకటమూగచెప్పి రాప్ర † తాపమంతనూ,
నారదుని ప్రతిజ్ఞకేమొ † దారిచేరె ధనముచేరె,
వారిజోదరుండు మనకు † వచ్చుటేగతి,
ధనకోటానకోట్లుగలిగె † ధనముగలిగె సత్యభామ,

తరముగాదు ఇంక నెవరి † తరముగా దన,
ఎక్కువైన తల్లితండ్రు † లుక్కుమీఱియుండగాను దేవి,
దాన మిచ్చుటేమొ తెలియదాయెనూ,
నందుడుండగాను యశోద † సుందరీ ఉండగాను,
దేవిదానమిచ్చుటేమొ † తెలియదాయెనూ,
తాను మొదలు యెనామంద్రు † స్త్రీలెల్ల నుండగా
ను, తరుణి! కాంతు దానమియ్య † ధర్మమున్నదా,
పట్టంపుదేవివైతె † ప్రాభవంబు చెల్లుగాని,
అమ్మలార చెప్పుడేమి † యాగడంబిది,
వేడ్కతోను యింద్రపదవి † చూడబోయి,
తెచ్చినట్టి పమిడి రాసు లన్ని పెద్ద సత్య † భామ కిచ్చెనూ
రాజులెల్ల తెచ్చి రాసిపోసిన,
నట్టిధనము, † భామలార! విభుడు సత్య † భామ కిచ్చెనూ,
చిన్న నాడు తాను పెట్టు † కొన్న భూషణములెకాని,
పిన్నమంత లేదు నాకు † వెన్నుఁడెరుగునూ,
అయినగాని మనకుగలుగు † నంతవస్తు వియ్యవలెను,
కాని వెనుకవత్తునేను † కదలిపొమ్మనె,
అనుచు లేచి రుక్మిణమ్మ † అనుమదించి,
సవతిజనుల మూలవిందుచేసి పంపె † మోదమొప్పగాను,
స్నానమాచరించి మంచి † సరసవస్త్ర,

భూషణములు † మేనుతీర్చుకొని యింత, మెరుగుతీఱంగా,
తులసి దేవి నలికిమంచి † చెలువమమర,
ముగ్గుబెట్టి, పడఁతి షోడశోపచార పూజఁ † బఱంగఁ జేసెనూ,
నాతి నాతి తులసి దళమొకండు † చేతఁగొనుచు నేగి,
జనుల, కౌతుకమున దొలువుగాను † కదలివచ్చెనూ,
వచ్చి నారదునికి మ్రొక్కి † వాసిగాను నిలిచినప్పుడె,
మెచ్చి దేవి మానిచాల † మేలు మేలనె,
యింతినీకు గలదెనాకు † యితనియెత్తు వస్తువైన,
ఎంతసేపు నెవరికైన † నిచ్చిపోదునా,
అనుచు నారదుండు పలుక వినుచునపుడు,
రుక్మిణమ్మ, ఘనులుమీఱు తెలియ నట్టి † కార్యమేమనె,
కలయుగమ్ములల్ల అతని † గర్భగోళమందు గలవు,
హరిసమానమైన వస్తువేమి † అన్యమున్నదీ.
అరసి కొండ తులసిదళము † హరిసమాన,
మయినదనుచు చెప్ప దూపు మునులు ప్ర † సిద్ధిగాగనూ,
వారిమాటనిక్కమేని † వాసిగాను,
తులసిదళము హరిసమానమైదనుచు † నతివయుంచెను,
త్రాసులో తులసిదళము † నిట్టులుంచగానె,
తులసిదళము సరిగతూగె † తోరమొప్పగా,
సరసముగ సీతనార్య జాతసన్నిధానమనఁగ,
తోరమైనట్టిదీ చ † తుర్థపటలమూ॥

తులసి గోవింద నామములు.

1. భక్తితో తులసికీ గోవిందా– రామ–
   పాదు నే చేతునూ గోవిందా,
2. కృష్ణతులసెమ్మకూ గోవిందా– రామ–
   మ్రొక్కు నే చేతునూ గోవిందా,
3. నిత్యోదకములనూ గోవిందా– రామ–
   నెమ్మదిని నేఁ బోతు గోవిందా,
4. భాగీరథీగంగ గోవిందా రామ–
   పమిడి బిందెలఁ బోతు గోవిందా,
5. తులసిపాదము గడిగి గోవిందా– రామ–
   పైఁ జల్లుకొందునూ గోవిందా;
6. కంచు కొప్పెరలతో గోవిందా– రామ–
   కాశి గంగా బోతు గోవిందా,
7. విరివిగల కొమ్మలను గోవిందా– రామ–
   విమలార్ఘ్య మిత్తునూ– గోవిందా,
8. కడసారి కొమ్మలకు గోవిందా– రామ_
   కాంచనార్ఘ్యం బిత్తు– గోవిందా,
9. భక్తితోఁ బూజింప గోవిందా– రామ–
   పఱగు నైదువతనము గోవిందా,

10. గోమయముతో సదా గోవిందా- రామ-
సీమాన నలుకుదును గోవిందా,

11. బృందావనము నిట్లు గోవిందా- రామ-
సుందరముగా నలికి గోవిందా,

12. ముత్యాల ముగ్గులూ గోవిందా- రామ-
ముదముతో నే బెడుదు గోవిందా,

13. వజ్రాల ముగ్గులూ గోవిందా- రామ-
వరుసతో నే బెడుదు గోవిందా,

14. రత్నాల ముగ్గులూ గోవిందా- రామ-
రమ్యముగ నే బెడుదు గోవిందా,

15. కెంపులా ముగ్గులూ గోవిందా- రామ-
సొంపుతో నే బెడుదు గోవిందా,

16. పచ్చలా ముగ్గులూ గోవిందా- రామ-
పద్మాలు నే బెడుదు గోవిందా,

17. తామరల ముగ్గులూ గోవిందా- రామ-
యేమఱక నే బెడుదు గోవిందా,

18. కర్పూరపు ముగ్గులూ గోవిందా- రామ-
యేప్రొద్దు నే బెడుదు గోవిందా,

19. అష్టదళ పద్మాల గోవిందా- రామ-
ఇష్టమున నే బెడుదు గోవిందా.

20. ఒప్ప చాతుర్మాస్య గోవిందా- రామ-
ఒక్కద్వాదశినాఁడు గోవిందా;

21. నీమమ్ముతో ప్రజలు గోవిందా- రామ-
నిన్ను పూజింతురూ గోవిందా;

22. అష్టహారతులలో గోవిందా- రామ-
అరవై-వేల వత్తు లేసి గోవిందా;

23. ఏకహారతులలో గోవిందా- రామ-
వెయివత్తులే వేసి గోవిందా;

24. పంచహారతులలో గోవిందా- రామ-
పదివేల వత్తు లేసి గోవిందా;

25. రాగి పళ్లెరములో గోవిందా- రామ-
లక్ష వత్తులు వేసి గోవిందా;

26. గోఘృతము గొని తెచ్చి గోవిందా- రామ-
కోటి వత్తులు వేసి గోవిందా;

27. శ్రీమహాలక్ష్మికి గోవిందా- రామ-
చెలఁగ దీపము నుంతు గోవిందా;

28. సాంబ్రాణి ధూపాలు గోవిందా- రామ-
సరవి దీపాలిత్తు గోవిందా;

29. కదళిఫల శర్కరల గోవిందా- రామ-
కమ్మనైవేద్యం బిత్తు గోవిందా;

30. అవసరార్థం బయి గోవిందా— రామ—
అమృతఫలముల నిత్తు గోవిందా;

31. నేయి నింపిన మంచి గోవిందా— రామ—
పాయసము బూరెలూ గోవిందా;

32. వేవేగఁ గొనివచ్చి గోవిందా— రామ—
నైవేద్య మిత్తునే గోవిందా;

33. లక్ష్మీప్రసాదమును గోవిందా— రామ—
లక్షణముగా గొందు గోవిందా;

34. సిరిసంపదల తోడ గోవిందా— రామ—
స్థిరముగా నుందుమూ గోవిందా;

35. తులసిగోవిందాలు గోవిందా— రామ—
తోయజాక్షులు బాడ గోవిందా;

36. తులలేని సంపదలు గోవిందా— రామ—
తోడ్తోన బొందుదురు గోవిందా.

తులసి షోడశోపచార పూజ.

† ఆచమనము:— కేశవాయ స్వాహా, । నారాయణాయ స్వాహా, మాధవాయ స్వాహా, గోవిందాయ నమః విష్ణవేనమః, మధుసూధనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయనమః, పద్మనాభాయనమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయనమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీకృష్ణాయ నమః.,

† ప్రాణాయామము — ఉత్తిష్ఠంతు భూతపిశాచాః, యే తే భూమిభారకాః, ఏతేషాం అవిరోధేన బ్రహ్మకర్మ సమారభే. ఓంభూః, ఓంభువః ఓగ్ంసువః ఓంమహః ఓం జనః ఓంతపః ఓగ్ం సత్యం ఓంతత్సవితుర్వరేణ్యాం భర్గోదేవస్య ధీమహి ధియో యో నః ప్రచోదయాత్. ఓమాపో జ్యోతీరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్.

† సంకల్పము:— మమ ఉపాత్తదురితక్షయద్వారా శ్రీపరమే

శ్వర ముద్దిశ్య పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే ఆద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేత వారాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమ పాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే ††...మధ్య దేశే...గృహే† సమస్తదేవతా బ్రాహ్మణ హరి హర గురుసన్నిధౌ అస్మిన్ వర్తమానేన వ్యావహారిక చాంద్రమానేన††......సంవత్సరే॥ ఋతౌ॥ ......మాసే......పక్షే........తిథౌ.....వాసర యుక్తాయాం శుభతిథౌ లక్ష్మీనారాయణసహిత తుల సీదేవతా ముద్దిశ్య లక్ష్మీనారాయణ సహిత తులసీ దేవతా ప్రీత్యర్థం తులసీ షోడశోపచారపూజాం కరిష్యే.

---

†† ఈగుర్తు గలచోట తమకు ప్రక్కనున్న రెండు ముఖ్య నదులను కూర్చి చెప్పవలెను.

ఉదాహరణము:—కృష్ణా గోదావరుల నడిమివారు కృష్ణాగోదావర్యోః మధ్యదేశే-అని యిట్లు మార్చుకొన వలయును.

† ఇచ్చట తామున్న యిల్లు స్వంతమైన-స్వగృహే-అని, బంధువులదైన బంధుగృహే-అని, తాత్కాలికమైన-వసతి గృహే అని చెప్పుకొనవలెను.

†† ఈ గుర్తుగల చోటులలో ఆయా సంవత్సరాదుల పేర్లు వగైరాలను చెప్పుకొనవలెను.

కలశపూజ:— తదంగ కలశపూజాం చ కరిష్యే.

౧. శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః
కంఠే రుద్రస్సమాశ్రితః,
మూలే తత్ర స్థితో బ్రహ్మా
మధ్యే మాతృగణాస్స్మృతాః.

౨. శ్లో॥ కుక్షౌ తు సాగరాస్సర్వే
సప్తద్వీపా వసుంధరా,
ఋగ్వేదోఽథ యజుర్వేద
స్సామవేదో హ్యథర్వణః.

౩. శ్లో॥ అంగైశ్చ సహితాస్సర్వే
కలశాంబు సమాశ్రితాః

౪. శ్లో॥ గంగే చ యమునే చైవ
గోదావరి సరస్వతి,
నర్మదే సింధు కావేరి
జలేస్మిన్ సన్నిధిం కురు.

---

† ఈ మంత్రములు చెప్పుచు పూజచేయు పంచపాత్రకు గంధము పెట్టవలెను.

---

† ఆయాంతు శ్రీతులసీ పూజార్థం దురితక్షయకారకాః, కలశోదకేన పూజాద్రవ్యాణి దేవ మాత్మానం చ సంప్రోక్ష్య.

౧. ధ్యానము — (ఈ క్రింది శ్లోకము చదివి ధ్యానింపవలెను)

శ్లో॥ తులసి అమృత జన్మాసి సదా త్వం కేశవప్రియే, కేశవార్చన యోగ్యే మే వరదా భవ సర్వదా. శ్రీ తులసీ దేవతాభ్యో నమః. ధ్యాయామి.

౨. ఆవాహనము — (పూవు చేత తీసికొని, ఈ శ్లోకము చదివి ప్రతిమపై బెట్టునది.) శ్లో॥ కృష్ణానందాశ్రు సంభూతే వరదే తులసి స్వయం, త్వా మద్యావాహయా మ్యార్యే కమలాపతివల్లభే॥ శ్రీ తులసి దేవతాభ్యో నమః ఆవాహనం సమర్పయామి.

---

† ఈ మంత్రమును చెప్పుచు తమల పాకుతో ఆ కలశము నందలి నీళ్లుముంచి పూజకై తెచ్చుకొన్న పూవులు గంధము వగైరాల మీదను తన మీదను తులసి ప్రతిమ మీదనున్ను చల్లుకొనవలెను.

---

3. పాద్యము — (ఈ క్రింది శ్లోకము చదువుచు ఉద్ధరిణెతో కొంచెము నీళ్లను పూజ పళ్లెరములో పోయవలెను.) శ్లో॥ హరిప్రియే నమస్తేస్తు అచ్యుతానంద కారిణీ, పాద్యం గృహాణ దేవేశి అక్షయ్య ఫల

దాయినీ. శ్రీ తులసీ దేవతాయైనమః పాదయోః పాద్యం సమర్పయామి.

౪. అర్ఘ్యము — (ఈ క్రింది మంత్రము చెప్పుచు పై వలెనే ఇంకొక ఉద్ధరిణె నీటిని పోయవలెను.) శ్లో॥ నారాయణ ప్రియే దేవి నానాపద్వినివారిణీ, గృహాణార్ఘ్యం మయాదత్తం పుణ్యతీర్థాత్సమాహృతం॥ శ్రీ తులసీ దేవతాయైనమః హస్తయోరర్ఘ్యంసమర్పయామి.

౫. ఆచమనము — (పైవలెనే)

శ్లో॥ నానా తీర్థాత్సమానీతం విశుద్ధం దేవి సర్వదా, స్వీకురుష్వాచమనం దేవి శ్రీవిష్ణోః ప్రియకారిణీ.
శ్రీతులస్యైనమః—ఆచమనం సమర్పయామి.

౬. మధుపర్కము —

భక్తిప్రియే భక్తిగమ్యే భక్తాభీష్ట ప్రదాయినీ మధుపర్కం గృహాణేదం మాధవప్రియభాషిణీ.
శ్రీతులస్యైనమః—మధుపర్కంసమర్పయామి.

౭. స్నానము — (ఈ మంత్రముతో నీటిని ప్రోక్షించేది.)

ఆపోహిష్ఠామ యోభువః, తాన ఊర్జేదధాతన, మహేరణాయ చక్షసే, యోవశ్శివతమోరసః, తస్యభాజయ తేహనః, ఉశతీరివమాతరః తస్మా అరంగమామవో యస్యక్షయాయ జిన్వథ

ఆపోజనయథా చనః॥ శ్రీతులసీ దేవతాయై నమః ఉపచారికస్నానం సమర్పయామి. శ్లో॥ దధిక్షీర సమాయుక్తం మధ్వాజ్య గుడసంయుతం, ఘృత యుక్తేన కర్తవ్యం స్నానం పంచామృతాదిభిః. శ్రీతులసీ దేవతాయై నమః పంచామృతస్నానం సమర్పయామి. శ్లో॥ జ్ఞాన మూర్తే భద్రమయి విద్యా తేజస్సురేశ్వరి; స్నానం గృహాణ దేవేశి మహాలక్ష్మి ర్నమోస్తుతే. శ్రీతులస్యైనమః శుద్ధోదక స్నానం సమర్పయామి.

౮. వస్త్రయుగ్మము — శ్లో॥ వనమాక్తికహారేణ సూత్ర దేవ్యంగయుక్తదా, దివ్యచందనసంయుక్తం నవవస్త్రం దదామి తే-శ్రీతులస్యైనమః వస్త్ర యుగ్మం సమర్పయామి.

౯. యజ్ఞోపవీతము — శ్లో॥ రాజతం బ్రహ్మసూత్రంచ రోచనం చోత్తరీయకం, అనేకరత్న సంయుక్త ముపవీతం దదామ్యహం॥ శ్రీ తులస్యైనమః- యజ్ఞోపవీతం సమర్పయామి.

౧౦. గంధము — శ్లో॥ దివ్యగంధ సమాయుక్తం దివ్య చందన ముత్తమం, సకర్పూరయుతం కృత్వా దివ్య గంధం దదామి తే-శ్రీతులస్యైనమః-శ్రీగంధాచే ధారయామి.

౧౧. పుష్పపూజ:— అమృతార్ణవ సంభూతే నవమూక్తిక సంయుతే, అక్షతైః పూజయిష్యామి అజితాయై నమోస్తుతే † శ్రీతులస్యైనమః దివ్యపరిమళపుష్పైః పూజయామి.

† ఇచ్చట శక్తియున్నచో అష్టోత్తర పూజనుకాని, లేనిచో ఈ యొక్క శ్లోకమునే చెప్పిగాని పూజ చేయవచ్చును.

౧౨. ధూపము — శ్లో॥ దశాంగం గుగ్గులూపేతం సుగంధం సుమనోహారం, ధూపం గృహాణ-దేవేశి తవ ప్రీతివివర్ధనం, శ్రీ తులస్యైనమః ధూప మాఘ్రాపయామి.

౧౩. దీపము:— సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినా యోజితం మయా, గృహాణ మంగళం దీపం త్రైలోక్యతిమిరాపహమ్.
శ్రీతులస్యైనమః దీపం దర్శయామి.

౧౪. నైవేద్యం:— సఘృతం పరమాన్నంచ శర్కరాది సమర్పితమ్, మహాలక్ష్మి నమస్తేస్తు వరదే భక్తవత్సలే.
శ్రీ తులస్యైనమః నైవేద్యం సమర్పయామి.

౧౫. తాంబులం:— శ్లో॥ కర్పూరై ర్నాగవల్లీ దళైర్యుతం కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతి

గృహ్యతాం, శ్రీతులస్యై నమః తాంబూలం సమర్పయామి.

౧౬. కర్పూర నీరాజనం — శ్లో॥ సురాసురశిరోరత్నే మహాలక్ష్మి సుఖప్రదే, గృహాణానంద నీరాజం భక్త్యా దత్తం మయాధునా.

శ్రీతులస్యైనమః ఆనంద కర్పూర నీరాజనం దర్శయామి.

ఛత్రంధారయామి చామరం వీచయామి సమస్తరాజోపచారాన్ సమర్పయామి. (కొంచెము నీళ్లుచేతిలో పోసుకొని ఈక్రింది మంత్రము చెప్పి వదలి పెట్టవలెను.) అనయా షోడశోపచారపూజయా శ్రీమన్నారాయణ సహిత శ్రీతులసీ మహాలక్ష్మి దేవతా సుప్రీతా సుప్రసన్నా భవతు. (తరువాత ఒకదళము తులసిని సిగలోనుంచుకొని పాదులోని తీర్థమును కొంచెము పుచ్చుకొనవలెను.) తులసీ ప్రసాదం శిరసా గృహ్ణామి.

తులసి పూజ ముగిసినది.

తులసి అర్ఘ్యము.

ఇరుసులు రెండు చక్రంవకటి, శ్రీహరీ సాహరీ, పారేటి కాలువలు పట్టేటిరథాలు, గంగాపుత్రిక, యమునాపుత్రిక సప్త సాగరాలకు కర్తయైన శ్రీమన్నారాయణమూర్తి, పద్మశ్చపద్మ కన్యక, కేయూరాలు మకరకుండలాలు, స్వామి సింహాద్రిపర్వతం మీాద, యేడుగుర్రాలు యేడురథాలు నిండినసభలో, నీడచూడ వచ్చి యేమాయెనోయని, శ్రీహరి తొణక్కుండా శృంగారంమాయకుండా, సారమైన పమిడిపళ్లెరములో నీమైన పిండి వంటలు పెట్టుకుని, వరాలడిగే ప్రాయాలొచ్చెను, యేమినోము యేమివ్రతం, వడిగాలకూతుళ్లు అందలాలఅల్లుళ్లు, మాణిక్యాల మనమలు, యేటమున్నాట అరవయికాలాలూ ముత్తయిదువతనము, శివునికి శ్రీకృష్ణమూర్తికి అష్టదిక్పాలకులకు అశ్వినీదేవతులకు తులశమ్మకు శ్రీమహావిష్ణువునకు సూర్యనారాయణమూర్తికి, నూరువేల అర్ఘ్యములు నూరువేల ప్రదక్షిణములు, ప్రదక్షిణం పాపనాశనం, ప్రదక్షిణం పాపవిమోచనం, ప్రదక్షిణం మోక్షదాయకమ్.

తులసి అర్ఘ్యం సంపూర్ణము.

పాలగాటు.

త్రాచుపాము కాటువలన గలుగు చావు తప్పుట

పాలగాటు:-- 1-4-1927. ఇంపీరియల్ ఫారెస్టు ఇంజనీరింగు కొలువు నందున్న దాసన్ గారు ఒలవకోట ప్రాంతమునయందు, ధోణికనుమల అడవులయందు, టేకుమ్రానుల కోత పనులను పరీక్షించి, సాయంత్రము యింటికి వెళ్లుటకై తన మోటారు సైకిలునెక్కి పయనమయ్యెను. కొంత దూరమట్లు పోవులోపలనే బండి చక్రముల క్రిందుగ నేదో మెత్తగను, సంచరించుచున్నట్లును తోచెను. తటాలున తన కుడికాలి చీలమండకుపై నేదో తీక్ష్ణముగ కఱచినట్లుండె. వెంటనే వెనుకకు తిరిగి కొంతదూరము పోగానే దాసన్ గారు, పెద్ద త్రాచుపాము చక్రముల క్రింద నలిగి రెండు తునకలుగ చచ్చిపడియుండుటను గాంచి, భయభ్రాంతులైరి. చక్రము వత్తిడి వలన ఓర్వలేని బాధచే ఆ సర్పమతని కాలు కఱచెను. గాయమును పరీక్షించగా రెండు విషకోరలు కాలికి తొడుగుకొనిన సాక్సులగుండ కాలిలోకి దిగియుండెను. తానొంటిరిగ ఆయరణ్యమధ్యమున చిక్కుటచే, యోచించుట కాతనికవకాశము లేదయ్యెను. అతిధైర్యముతో నతడు గాయమును తనవద్దయున్న తోట కత్తితో కోసి, ధారాళముగ రక్తము స్రవించునట్లు చేసెను. అంతటితో తృప్తినొందక, విషమును గాయమునుండి పీల్చి తన బైసికలులోయున్న పెట్రోలుతో గాయమును కడిగి గాయమునకు పైగ గట్టిగ కట్టుకట్టి తన "ట్రయంఫ్" మోటారు బైసికలునెక్కి ఒలవకోటకు పయనమయ్యెను. అట్లు పోవుటకు పూర్వము దాసన్ గారు ఆత్రాచుతలను నఱికి జ్ఞాపకార్థము వెంటదెచ్చెను.

అక్కడి డాక్టరు ఏ. కె. రాఘవన్ గారును, తదితరులును ఆరాత్రి యంతయు దాసన్ గారి స్థితిగతులను గమనించుచుండిరి. తోడనే చేయవలసిన చికిత్సల రోగియే చేసుకొన్నందున సంతసించుచు డాక్టరు తిరిగి బలమును కలిగించు ఔషధముల మాత్రమునిచ్చెను. దైవవశమున మరియెట్టి చెడుపును కలుగక మరునటి దినము దాసన్ గారు దేహస్వాస్థ్యతనుబొంది యథారీతిగ తనకార్యములను గవర్నమెంటురంపపు పనుల శాలయందు చూచుకొనుచున్నారు.——(హిందూపత్రిక)

ఇచ్చట, చదువరులు, పాము కఱచిన వెంటనే కాటును కత్తితో కోసి రక్తమును బైటకు కారునట్లుచేసిన ఫలమును గమనించవలయును.

కేసరి "లోధ్ర"

గర్భాశయరోగ నివారిణి.

స్త్రీలపాలిటికిది 'వరప్రసాద'మనిన్ని, కల్పవృక్షమనిన్ని కామధేనువనిన్ని, కొంగు బంగారమనిన్ని, రత్నఖచిత యాభరణమనిన్ని, సర్వాభీష్టప్రదాయిని యనిన్ని, వాడిన వారు పలువిధములుగ స్తోత్రముచేయు చున్నారు.

ఈ యౌషధరాజము హిందూదేశపు వన ఓషధులతో తయారుచేయబడినది. దీని స్వరూపము, రుచి, జుంటె తేనెను బోలియుండును.

ఇది, ఋతుశూల, ఋతుస్రావదోషము, ఋతుస్రావము హెచ్చుతక్కువలగుట, ఋతుస్రావము వివిధ రంగులుగ స్రవించుట, ప్రదరరోగము, అస్థిస్రావము, సోమరోగము, సూతికావాతము, సంతానహీనత, సూతికగడ్డ, మూర్ఛ, పిశాచబాధ, మొదలగు ఈగర్భాశయరోగములను కుదుర్చుటయేగాక రక్తహీనత, అజీర్తి, మలబద్ధకము, నడుము నొప్పి, కాళ్లుచేతులు మంట, ఉబ్బసము, మొదలగు వ్యాధులనుగూడ నమ్మకముగ కుదుర్చుచున్నది.

ఇది అన్ని మందులషాపులలో దొరుకును.

పెద్దబుడ్డి—రు. 3-0-0 లు. చిన్న బుడ్డి రు.1-10-0 లు.

టెలిగ్రాం: "కేసరి"
మద్రాసు.
టెలిఫోన్: 3486.

కేసరి కుటీరం.
ఆయుర్వేద ఔషధశాల,
ఎగ్మూరు, మదరాసు.

KESARI KUTEER
CHEMISTS & DRUGGISTS

END OF
TITLE